నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
17 ఏప్రిల్ 2026

# అధికారుల తీరుపై మండిపడ్డ కలెక్టర్ ప్రతీక్ జైన్

## కోస్గి పట్టణ సమగ్రాభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్ ప్రతీక్ జైన్

## పబ్లిక్ హెల్త్, మున్సిపల్ కమిషనర్, ఆర్ అండ్ బి అధికారులపై ఆగ్రహించిన కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 16, (నినాదం):**

కోస్గి మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్ ప్రతీక్ జైన్. గురువారం నాడు కోస్గి పట్టణంలో నిర్మిస్తున్న సైన్స్ మ్యూజియం పనులను చూశారు. పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. పక్కనే ఉన్న మున్సిపల్ పార్కును పరిశీలించారు. బస్టాండ్ మలుపు దారి వద్ద జంక్షన్ ఏర్పాటు కోసం అధికారులకు సూచనలు చేశారు. అలాగే రూ.10.50 కోట్లతో కోస్గి పట్టణ డంపింగ్ యార్డ్ కు సీసీ రోడ్ల నిర్మాణ పనులు, ప్రహరీ నిర్మాణ పనులను డంపింగ్ యార్డుకు వెళ్లి పరిశీలించారు. డంపింగ్ యార్డులో చెత్తాచెదారానికి నిప్పు ఎందుకు పెట్టారని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. యార్డులో మిగిలిన ఇతర పనుల ఆలస్యంపై సంబంధిత అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. కోస్గి పట్టణంలో చేపట్టే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పూర్తిస్థాయిలో పనులు కొనసాగడం లేదని, అసలు పట్టణంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయనే ఆనవాళ్లే కనిపించడం లేదని కలెక్టర్ పబ్లిక్ హెల్త్, అర్ అండ్ బీ, మున్సిపల్ కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా వచ్చే మురుగు నీటి నిల్వ కోసం పట్టణ



శివారులోని ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పట్టణంలో మందకొడిగా సాగుతున్నాయని, నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయానికి వెళ్ళి కోస్గి పట్టణ సమగ్ర అభివృద్ధికి రూ.305 కోట్లు మంజూరు కాగా ఆ నిధులతో పట్టణంలో సీసీ రోడ్లు, వీధి దీపాలు, హై మాస్ట్ లైట్లు, జంక్షన్ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, అప్రోచ్ రోడ్లు, మేజర్ లింక్ రోడ్స్, సీసీ, డ్రైనేజీల నిర్మాణాలు, చెరువుల సుందరీకరణ తదితర అభివృద్ధి పనుల ప్రస్తుత పరిస్థితి గురించి ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ అధికారులతో కలెక్టర్ చర్చించారు. కాంట్రాక్టర్ అభివృద్ధి నిర్మాణ పనులను కూలీలు లేరని, పండగలు ఉన్నాయనే కారణాలతో నిర్మాణ పనులను నెలల తరబడి నిలిపి వేస్తున్నాడని కోస్గి మున్సిపల్ చైర్మన్ ఎన్. నరేందర్, పలువురు కౌన్సిలర్లు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ అభివృద్ధి పనులు ఎక్కడా ఆగిపోకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, నిర్మాణంలో ఉన్న మిగతా పనులను నిర్ణీత గడువు లోపే పూర్తి చేయించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పనులు ముందుకు సాగుతాయని, ఆయా శాఖల అధికారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



**పట్టణ సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం కోస్గి పట్టణంలోని 7వ వార్డులో ఏర్పాటు చేసిన పట్టణ సభకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ తో పాటు కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ కుమార్, మున్సిపల్ చైర్మన్ ఎన్ నరేందర్, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పట్టణ సభ లో పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ నాగరాజు సభలో సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. కోస్గి మున్సిపాలిటీ సమగ్ర స్వరూపాన్ని, ఇంతవరకు మంజూరైన నిధులు చేసిన అభివృద్ధి పనులు, పట్టణంలో అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను కమిషనర్ వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం 290 కోట్ల మంది మహిళలు ఉపయోగించుకున్నారని, అందుకుగాను 10 వేల కోట్లకు పైగా మహిళలకు ఆదా అయిందని తెలిపారు. అలాగే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను అందజేయనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఒక్కో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఆగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.





# డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 16, (నినాదం):**

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆటో, టాక్సీ, టిప్పర్, ట్రాక్టర్ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిచారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ డ్రైవర్లకు నిర్వహిస్తున్న కంటి పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా వయస్సు పెరుగుతున్న కొద్దీ కంటి చూపు మందగించడం, కలర్ బ్లైండ్ వంటి సమస్యలు రావచ్చని, అందువల్ల డ్రైవర్లు తరచూ కంటి పరీక్షలు చేయించుకోవడం అవసరమని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్ రహదారి సూచనలు సరిగా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం కంటి వైద్య పరీక్షలు చేసుకున్న వారికి ఉచితంగా కళ్లద్దాలు అందించడంతో పాటు తగిన చికిత్సలు కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అందించబడతాయని చెప్పారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రతపై పలు సూచనలు చేశారు. డ్రైవర్లు తప్పనిసరిగా డిఫెన్స్ డ్రైవింగ్ పాటించాలని, వేగ పరిమితులను మించకుండా వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలను పాటించాలి, మద్యం సేవించి వాహనం నడపకూడదు, కారులో సీట్ బెల్ట్, ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని పేర్కొన్నారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదు, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు. అలాగే వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, ప్యూసీ, రిజిస్ట్రేషన్ పత్రాలు చెల్లుబాటు అయ్యేలా చూసుకోవాలని, బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని సూచించారు. ఈ శిబిరం ద్వారా 100 మందికి పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడినట్లు తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్డీవో రామ్ చందర్, డీఎంహెచ్ఓ జయ చంద్ర మోహన్, ఆర్టీఓ మేఘా గాంధీ, ఆర్టీఓ మెంబర్ పోశాల్ రాజేష్, సీఐ శివశంకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు హరి నారాయణ బట్టడ్, కంటి వైద్య నిపుణులు డాక్టర్లు సునీల్, మల్లిక, సాయి ఆదిత్య, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాజు, ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య, సిబ్బంది మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.



## ప్రభుత్వం హామీలు అమలు చేయకపోతే ఏప్రిల్ 22 నుంచి సమ్మె: మధిర ఆర్టీసీ జేఏసీ

**మధిర, ఏప్రిల్ 16 (నినాదం):**

ఆర్టీసీ కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం సమ్మెకు సిద్ధం కావాలని ఆర్టీసీ కార్మిక సంఘం జేఏసీ నాయకులు యావత్ కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. గురువారం మధిర డిపో గేటు ఎదుట మీటింగులో జేఏసీ నాయకులు పాల్గొని ప్రభుత్వ యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు. కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేపదే విజ్ఞప్తులు చేసిన ప్రభుత్వం స్పందించకపోవడం కార్మికులను సమ్మె మార్గంలోకి నెట్టిందని అన్నారు. కాబట్టి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే, అన్ని సంఘాలను ఐక్యం చేసి జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ నుంచి సమ్మెను తీవ్రస్థాయిలో చేపడతామని స్పష్టం చేశారు. కార్మికుల ఐక్యతే మా బలం, మా పోరాటమే మా హక్కుల సాధనకు మార్గమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకులు పార్టీ అప్పారావు, అరుణ కుమారి, రామచంద్రరావు, తిమ్మనేని రామారావు, మద్ది రెడ్డి పూజ చేసి నాయకులు నాగుల్ మీరా, వెంకటేశ్వర్లు, గోపాల్ రావు, రహీం, భాస్కర్ రావు, శ్రీను, జమలయ్య, కొండలరావు, శ్రీనివాసరావు, కాలీషా తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్-అలైవ్ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు

**మణుగూరు ఏప్రిల్ 16 (నినాదం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ప్రజా పాలన ప్రజా ప్రణాళికలో భాగంగా అరైవ్,అలైవ్ కార్యక్రమము డివిఆర్ ఫంక్షన్ హాల్ లో పోలీసుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. మణుగూరు పట్టణంలో ఉన్న ఆటో డ్రైవర్ల అందరికీ కంటి వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు,సలహాలు వైద్యులు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.... వాహనం నడిపే ప్రతి డ్రైవర్ 40 సంవత్సరాలు దాటితే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అని అన్నారు. అటువంటివారు డ్రైవ్ చేసే సమయంలో తప్పనిసరిగా కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని దానికి అనుగుణంగా కళ్ళజోళ్ళు సహాయంతో వైద్యుల సూచనలతో వాహనాలు డ్రైవ్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అలాగే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించిన నియమాల ప్రకారం. మద్యం తాగి వాహనాన్ని నడపవద్దు,అలాగే గంజాయి మత్తుపదార్థాలు, గుట్కాలు, కైనీలు సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల అనేక ప్రమాదాలు తెలియకుండానే పొంచి ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. మద్యం మత్తులో డ్రైవ్ చేసే డ్రైవర్లు రెప్పపాటులో వాహన ప్రమాదం జరిగితే వాహనంతో పాటు డ్రైవ్ చేసే డ్రైవరు, రోడ్డుమీద ప్రయాణించే మనుషులు ఎదురుంగా వచ్చే





వాహనాలకు పెద్ద ఎత్తున ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించాలంటే తప్పనిసరిగా డ్రైవర్లు రోడ్డు భద్రత సూత్రాలను పాటించాల్సిందేనని ఆయన అన్నారు. రెప్పపాటులో జరిగే ప్రమాదంలో అనేక కుటుంబాలు దిక్కులేని స్థితిలో రోడ్డుపై పడాల్సిన పరిస్థితి ఆచరిస్తున్నాయని ఆయన అన్నారు. రెప్పపాటు నిర్లక్ష్యం నిండు ప్రాణాలను బలిగొనే పరిస్థితులు ఆచరించనున్నాయని ఆయన అన్నారు. తప్పనిసరిగా వాహనం పై డ్రైవ్ చేసే డ్రైవరు లైసెన్స్ కలిగి ఉండాలని రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, భద్రత తో కూడిన డ్రైవింగ్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అనంతరం అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఆటో డ్రైవర్లకు సీఐ సూచించారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు విధిగా లైసెన్స్ కలిగి ఉండాలని వాహనాలకి ప్రభుత్వ నియమాలు ప్రకారం అన్ని అనుమతులు కలిగి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే వాహనాల్లో ప్రయాణం చేసే మహిళలు పట్ల ఆటో డ్రైవర్లు చాలా విజ్ఞతతో వినయంతో ప్రవర్తిస్తూ ప్రయాణికులను గమ్యస్థానం చేర్చాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అనంతరం ఏడూలం బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కంటి చూపు సరిగా ఉంటేనే ఏ డ్రైవరు అయినా సురక్షితంగా డ్రైవింగ్ చేయగలరని ఆయన అన్నారు. వాహనాన్ని రోడ్డు నిబంధనల భద్రతల సూచనల మేరకు వాహనాన్ని డ్రైవ్ చేస్తూ, ఎదురుగా వచ్చే వాహనాలను గమనిస్తూ సురక్షితంగా డ్రైవ్ చేయాల్సిన అవసరం ప్రతి డ్రైవర్కు ఉండాలని ఆయన సూచించారు. కంటి చూపు తక్కువగా ఉన్న డ్రైవర్లు రాత్రి వేళల్లో డ్రైవింగ్ చేస్తే చాలా ప్రమాదాలు పొంచి ఉంటాయని దీంతో అనేక ప్రాణాలు గాల్లో కలిసిపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. కంటి వైద్య శిబిరంలో ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ గౌరీ ప్రసాద్, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ సంజీవరావు మరియు కంటి వైద్య నిపుణులు టెక్నీషియన్స్ పాల్గొనగా, పట్టణంలో ఉన్న ఆటో డ్రైవర్లకుకంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు స్థానిక సీఐ నాగబాబు ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.



## సమాజంలో నలుగురి సంక్షేమం కోసం పాటుపడాలి

### స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువకులు

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 16 ( నినాదం)**

సమాజంలో తమ కోసం కాకుండా నలుగురి సంక్షేమం కోసం పాటుపడాలని నాగర్ కర్నూల్ 16వ వార్డు బిఆర్ఎస్ నాయకులు ఆలూరి నరేందర్ యువతకు సూచించారు. నాగర్ కర్నూల్ ,బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఆలూరి నరేందర్ జన్మదినాన్ని పురస్కరించుకొని యువకులు స్వచ్ఛంద రక్తదానం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ లో గురువారం సంజయ్ నగర్ యువజన బృందం ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం ద్వారా 8 యూనిట్ల రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సంజయ్ నగర్ కాలనీకి చెందిన యువకులు మాట్లాడుతూ నిత్యం ప్రజల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి నరేందర్ జన్మదినం సందర్భంగా నలుగురికి మేలు చేయాలన్న సంకల్పంతో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తమకు చూపిన సామాజిక బాధ్యతలో భాగంగా తాము స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు వారు తెలిపారు. తన పట్ల అభిమానంతో రక్తదానం చేసిన యువకులను ఆలూరి నరేందర్ అభినందించారు. రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలుగా నిలుస్తారన్నారు. యువతకు సామాజిక బాధ్యత ఎంతో అవసరమని తద్వారా సమాజం బాగుపడుతుందన్నారు. సంజయ్ నగర్ యువత సామాజిక సేవలో స్ఫూర్తిగా నిలిచారన్నారు.తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టిన యువకులను ఆయన అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## రేప్ కేసులో నలుగురు నిందితుల అరెస్టు

**భీమదేవరపల్లి, ఏప్రిల్ 16 (నినాదం):**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ములకనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న అత్యాచార కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం, ఎల్కతుర్తి జంక్షన్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో మల్లారం గ్రామానికి చెందిన ప్రధాన నిందితుడు శివతో పాటు అతనికి సహకరించిన మణికంఠ, వేణు, టోనీ @ గణేష్‌లను అరెస్టు చేసినట్టు ఏసిపి ప్రశాంత్ రెడ్డి తెలిపారు.నిందితుల వద్ద నుండి ఘటనలో ఉపయోగించిన ద్విచక్ర వాహనం మరియు మూడు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ముల్కనూర్ ఎస్సై రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## సీబీఎస్ఈ ఫలితాల్లో మెరిసిన నవ్య భారతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు

**నిజామాబాద్ ప్రతినిధి , ఏప్రిల్ 16 (నినాదం):**

సీబీఎస్ఈ విడుదల చేసిన పరీక్షా ఫలితాల్లో నగరంలోని నవ్య భారతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మెరిశారు. ఈ ఫలితాల్లో శౌర్య శ్రీవాత్సవ 479/500 , రియా పాటిల్ 479/500 మార్కులు అతుల్ కుమార్ 468/500, నీతికా రెడ్డి 462/500, సాయి ప్రణవి 462/500, నబిహ 456/500, ఇషాని 456/500, సుశాంత్ రెడ్డి 453/500, జోహారిన్ 450/500, పి. నీతికా రెడ్డి 450/500, ఆశ్రిత 448/500 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. మొత్తం 130 మంది పాఠశాల విద్యార్థులు పరీక్షలకు హాజరై 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల చైర్మన్ కె.సంతోష్ కుమార్, కరస్పాండెంట్ శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం పాఠశాల చైర్మన్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత, పార్టీ ప్రణాళికతో, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని భవిష్యత్తులో సైతం విద్యార్థులు ఇదే స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షిస్తున్నాం అని అన్నారు. విద్యార్థుల ఆల్ రౌండ్ డెవలప్మెంట్ కొరకు 13 ఎకరాలలో క్యాంపస్ ఉందని అందులో క్రీడా మైదానాన్ని నిర్మించామని ఇటీవల ఇండోర్ స్టేడియంలో ఆరు షటిల్ కోర్టులు ,క్యారం, తైక్వాండో, టేబుల్ టెన్నిస్, రైఫిల్ షూటింగ్ చెస్ క్రీడలకు ప్రాంగణం ఏర్పాటు చేశామని , ప్రతి సంవత్సరం రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయిలో తమ పాఠశాల క్రీడాకారులు ప్రతిభ చాటుతున్నారని అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి క్రీడల్లో భాగంగా మమేకమై ప్రాతినిధ్యం వహించాలని కోరారు. కరస్పాండెంట్ శ్రీదేవి మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం పాఠశాల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ఈ ఫలితాలు మా బృందం కృషికి నిదర్శనం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ, పాఠశాల అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉపాధ్యాయుల పర్యవేక్షణ వల్లే మా పిల్లలు మంచి ఫలితాలు సాధించారు. పాఠశాల యాజమాన్యానికి మా కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆంటోనీ హెచ్ఆర్ డైరెక్టర్ లత, వైస్ ప్రిన్సిపాల్ లు సరిత, సుధీర్ ,పాఠశాల ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పలు గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు -నాయకులు

**ఆర్మూర్, ఏప్రిల్ 16 ( నినాదం):**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలంలోని కోనాపూర్, ఇనాయత్ నగర్, అమీర్ నగర్ గ్రామాలలో కమ్మర్పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య, వైస్ చైర్మన్ బుచ్చి మల్లయ్య, పాలకవర్గ సభ్యులు, కమ్మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకేట్ రవి, మండల కాంగ్రెస్ నాయకులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పూజ కార్యక్రమాలు నిర్వహించి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమా న్ని దృష్టిలో పెట్టుకొని, దళారులకు పండించిన ధాన్యాన్ని విక్రయించుకొని నష్టపోవద్దని సదుద్దేశం తో అన్ని గ్రామాలలో వరి, మొక్కజొన్న కేంద్రాలను ముందస్తుగానే ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళాలకు విక్ర



యించకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకొని వచ్చి విక్రయించుకొని లబ్ధి పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే రైతుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, ఆయా గ్రామాల జిపి పాలకవర్గ సభ్యులు, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# తండ్రిని కొట్టి చంపిన కుమారుడు

### కౌటాలలో కలకలం

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 16(నినాదం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం కనికి గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. పెళ్లి చేయడం లేదనే ఆగ్రహంతో మద్యం మత్తులో ఉన్న కుమారుడు తన తండ్రిపై దాడి చేసి, అతని మృతికి కారణమైన సంఘటన స్థానికంగా సంచలనం రేపింది. వివరాల్లోకి వెళితే... ఈ నెల 15వ తేదీన కనికి గ్రామానికి చెందిన అవుతారె కుషబ్ రావు తన తండ్రి లింబాజీతో వివాహ విషయమై వాగ్వాదానికి దిగాడు. మాటామాటా పెరిగి కోపోద్రిక్తుడైన కుషబ్ రావు తండ్రి కడుపుపై తీవ్రంగా దాడి చేశాడు. దీంతో లింబాజీ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన లింబాజీని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం ఇంటికి తీసుకువచ్చినప్పటికీ, 16వ తేదీన ఆయన ఆరోగ్యం విషమించి మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కౌటాల



పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. కౌటాల సిఐ బి. సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిందితుడు కుషబ్ రావును అదుపులోకి తీసుకుని, సిర్పూర్(టి) అదనపు జేఎఫ్‌సీఎం కోర్టులో రిమాండ్‌కు హాజరుపరిచారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.





## రహదారి భద్రత నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

### సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్.. భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించిన సీఐ,ఎస్ఐ

**సుల్తానాబాద్, ఏప్రిల్ 16 (నినాదం):**

రహదారి భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ప్రజల కు సూచించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో మండల స్థాయిలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్ర కుమార్ హాజరై ఎరైవ్ ఏలైవ్ క్యాంపెయిన్ లో భాగంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు.గ్రామ స్థాయిలో రోడ్ సేఫ్టీ కమిటీలు అదే విధంగా మున్సిపల్ పరిధిలో వార్డు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని,రోడ్డు సేఫ్టీ కమిటీలో ఉన్న సభ్యులు గ్రామ స్థాయిలో మున్సిపల్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరగటానికి గల కారణాలు గుర్తించి పరిష్కరించాలని సూచించటం జరిగింది.హాజరైన ప్రజలందరితో రోడ్ సేఫ్టీ పై ప్రతిజ్ఞ చేయించారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం
17 ఏప్రిల్
2026







# పెబ్బేరు వేదికగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పథకాల అమలులో వేగం

**ప్రజలకు చేరువలో ప్రభుత్వం అరైవ్ అలైవ్ సందేశం.**



**పెబ్బేరు, ఏప్రిల్-16 (నినాదం):** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం రెండున్నరేళ్లలో అద్భుత ప్రగతి సాధించిందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.జిల్లెల్ల చిన్నారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలోని సహారా ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో యాదయ్య, డిటిఓ మానస, కొత్తకోట సీఐ రాంబాబు, ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంతో పాటు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించిన సందేశాన్ని చదివి వినిపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను ప్రభుత్వం చేపట్టడం అభినందనీయమన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే రహదారి భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. ఎంపిడిఓ రోజా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యక్రమంలో ప్రసంగిస్తూ విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తోందని, తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత విద్యాభ్యాసం వైపు దారి చూపాలని కోరారు. పెబ్బేరు ప్రాంతం విద్యావంతులు అధికంగా ఉన్న ప్రాంతమని, భవిష్యత్తులో నియోజకవర్గంగా మారే అవకాశాలు ఉన్నందున అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో బెల్ట్ షాపులను నిర్మూలించాలని, 33 శాతం పచ్చదనం పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రైతులు పంట మార్పిడి విధానం అవలంబించాలని, సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని సూచించారు. పామాయిల్ సాగుకు మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మండలంలో రైతు సంక్షేమంపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరిస్తూ, 4,138 మంది రైతులకు రూ.35.08 కోట్ల రుణమాఫీ, 11,459 మంది రైతులకు రూ.14.52 కోట్ల పెట్టుబడి సాయం అందించినట్లు వెల్లడించారు. మొత్తం 10,783 రేషన్ కార్డుల్లో 4,398 కొత్త కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యమని ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పథకాల అమలు వేగవంతంగా జరుగుతోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేసూ ప్రతి ఇంటికీ సేవలు చేరేలా కృషి చేస్తోందన్నారు ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలు కావడమే కాకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అరైవ్ అలైవ్ దేశంతో ప్రజల వద్దకు చేరుకుంటూ, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు కూడా ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ అభివృద్ధికి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ పనితీరును ప్రజలకు చేరవేయడమే కాకుండా, వారి అవసరాలను తెలుసుకోవడమే లక్ష్యమన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, గృహ జ్యోతి, వడ్డీ రహిత రుణాలు, ఉపాధి ... ఉండాలని హెచ్చరించారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో యాదయ్య, డిటిఓ మానస, కొత్తకోట సీఐ రాంబాబు, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్‌పర్సన్ సుమిత్ర, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, సర్పంచులు పాల్గొన్నారు. సర్పంచులు, మహిళలతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమంలో భాగంగా సర్పంచులు, కౌన్సిలర్లు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, మహిళలకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించి, భద్రతా నియమాలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమం రోజు సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

**పంట మార్పిడి వైపు రైతులకు సూచనలు**

- సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వాలి
- రైతు రుణమాఫీ, భరోసా అమలు వివరాలు వెల్లడి
- గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ లబ్ధి
- మహిళా సంఘాలకు వడ్డీ రహిత రుణాలు
- కొత్త రేషన్ కార్డుల జారీపై వివరాలు
- విద్యారంగానికి ప్రభుత్వం ప్రాధాన్యం
- త్వరలో విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం
- రోడ్డు భద్రతపై సర్పంచులు, మహిళలతో ప్రతిజ్ఞ
- 'అరైవ్ అలైవ్'తో విస్తృత అవగాహన కార్యక్రమాలు
- ప్రమాదాల నివారణకు హెల్మెట్ ధారణపై దృష్టి
- పెబ్బేరు అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం

# అన్ని మండలాల్లో మొక్కజొన్న కొనుగోలు

కేంద్రాల ప్రారంభానికి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కృషి....

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు పంటను విక్రయించాలి

బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం):**
నిర్మల్ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మంజూరు అయినట్లు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇదివరకే నిర్మల్, సారంగాపూర్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు.సంబంధిత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడటంతో కొత్తగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు అవుతున్నట్లు తెలిపారు. నిర్మల్ నియోజకవర్గంలో మొత్తం 19 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిందిగా ప్రభుత్వానికి గతంలో లేఖ రాసినట్లు మహేశ్వర్ రెడ్డి తెలిపారు. పంట దిగుబడి మేరకు ఇంకా అవసరమైన ప్రాంతాల్లో మిగతా కొనుగోలు కేంద్రాలు సైతం ఏర్పాటు చేయాలని, అందుకు అనుగుణంగా సంబంధిత శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ తో సైతం మాట్లాడినట్లు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం అలసత్వం చేయకుండా ఈ కొనుగోలు ప్రక్రియను ప్రారంబించాలని సూచించారు. రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద కనీస మద్దతు ధరకు విక్రయించుకోవాలని సూచించారు. ప్రవేటు వ్యక్తులకు, దళారులకు విక్రయించి మోసపోవద్దని సూచించారు.

# అదనపు కలెక్టర్‌కు టీజీఈజేఏసి వినతి

గురువారం నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం జాయింట్ యాక్షన్ కమిటీ (ఠ+జుజీూజ) ఆధ్వర్యంలో నేడు చేపట్టనున్న నిరసన కార్యక్రమాలకు సంబంధించి జిల్లా యంత్రాంగానికి ముందస్తు సమాచారం అందించారు. టీజీఈజేఏసీ చైర్మన్ వెలమల ప్రభాకర్ నేతృత్వంలో ప్రతినిధి బృందం జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు గారిని కలిసి, తమ నిరసన కార్యక్రమాలకు అనుమతి కోరుతూ వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సుదీర్ఘకాలపు పెండింగ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు.
ముఖ్యంగా రెండవ పిఆర్సి అమలు, ఏళ్ల తరబడి నిలిచిపోయిన పెండింగ్ బిల్లుల విడుదల, ఉద్యోగులు మరియు పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలు అందించేలా ఆరోగ్య కార్డుల మంజూరు, మరియు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (జూూ)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ూూూ) పునరుద్ధరించాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. వీటితో పాటు మరో 64 ఇతర డిమాండ్లను దశలవారీగా పరిష్కరించాలని కోరుతూ నేడు అన్ని మండల, డివిజన్ మరియు జిల్లా స్థాయి కార్యాలయాల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసనలు చేపడుతున్నట్లు అధికారులకు వివరించారు. ఈ నిరసనలో భాగంగా ప్రతి ఉద్యోగి తమ సమీపంలోని కార్యాలయాల వద్దకు భోజన విరామ సమయంలో తరలిరావాలని, ముఖ్యంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే ఆందోళనలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని చైర్మన్ వెలమల ప్రభాకర్ పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్‌ను కలిసిన వారిలో జేఏసీ సెక్రటరీ జనరల్ డాక్టర్ పిజి రెడ్డి, టీజీఓ ప్రధాన కార్యదర్శి డి. రమేష్ మరియు ఇతర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# "అరేయ్ అలైవ్ " కార్యక్రమంలో భాగంగా సోషల్ మీడియా "డే" విజయవంతం

**వాహనదారులు డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలు తప్పనిసరి పాటించాలి**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్**




**నిర్మల్ ప్రతినిధి, కుంటాల: ఏప్రిల్ 16 (నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా కొనసాగుతున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమం నాల్గవ రోజు సందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లిసోషల్ మీడియా డేలి ను విజయవంతంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం, ప్రమాదాలను నివారించడం వంటి అంశాలపై ప్రజలకు వివరంగా తెలియజేశారు. వాహనదారులకు సీట్ బెల్ట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరించడంతో పాటు, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాల గురించి హెచ్చరించారు. అలాగే, డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులను అనుసరించడం ద్వారా ప్రమాదాలను ఎలా నివారించవచ్చో సూచించారు. ముఖ్యంగా, మైనర్ డ్రైవింగ్‌ను పూర్తిగా నిరోధించాల్సిన అవసరాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేశారు. అలాగే, పోలీస్ సిబ్బంది తమ స్టేషన్ పరిధిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు,సమాచారం సోషల్ మీడియా వేదికలలో అప్లోడ్ చేసి, మరింత మందికి రోడ్డు భద్రతపై అవగాహన చేరేలా చర్యలు తీసుకున్నారు. ఈ అరైవ్ అలైవ్ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులతో పాటు, అన్ని శాఖల అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు యువత, తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మండల పరిధిలోని గ్రామాలు అభివృద్ధి చేయాలి

**అవగాహన సదస్సు**





**చేగుంట, ఏప్రిల్ 16 (నినాదం):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం నాడు రోజున మండల స్థాయి సమావేశం చేగుంట రైతు వేదిక నందు నిర్వహించారు . ఇట్టి సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధ్యక్షతన, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అన్ని గ్రామాల సర్పంచులు మరియు ఉప సర్పంచ్లు, రైతులు, గ్రామైక్య సంఘాల అధ్యక్షురాలు, యువజన సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మూడు విడుదల రైతు భరోసా, ఈ ఆసంగి 11575 రైతులకు రైతు భరోసా, రైతు బీమా, 58 మందికి , 5 లక్షల రూపాయలు చొప్పున నామినీకి, 14500000 లక్షలు 2024-25 లో 54 మందికి రైతు బీమా 2.74 పంట రుణమాఫీ, కూడా చేయడం జరిగింది. అనంతరం వ్యవసాయంత్రం వ్యవసాయ యాంత్రీకరణ సామాగ్రి సబ్సిడీపై కల్టివేటర్స్ వారికి 2 64 985 ఇవ్వడం జరిగిందని సంబంధిత అధికారి తెలిపారు.
హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ మండలంలోని మండలంలోని 612 ఇండ్లు, మంజూరు. అయ్యాయని 454 బేస్మెంట్ పూర్తి అయినాయి 550 మార్క్ అవుట్ అయినాయి అని 31 ఇల్లు పూర్తి అయ్యాయని వీటికి చెల్లించిన తొమ్మిది కోట్ల 81 లక్ష వారికి ఇవ్వడం జరిగింది. రెవెన్యూ శాఖ వారు మాట్లాడుతూ నూతన రేషన్ కార్డులు 1436 అడిషనల్ గా 5429 2025 26 నందు కళ్యాణ లక్ష్మికి 354 మందికి 3443990 చెల్లించినదని తెలిపినారు. విద్యుత్ శాఖ అధికారి మాట్లాడుతూ గృహజ్యోతి కింద 6999 మీటర్లకు గాను జీరో బిల్లుకు ప్రభుత్వం ద్వారా కోటి 92 లక్షల రూపాయలు జమ చేయడం జరుగుతున్నది అని తెలియ చేశారు. పంచాయతీ అధికారి మాట్లాడుతూ మన మండలంలో చేయూత పెన్షన్ల కింద, మొత్తము 6900 పెన్షన్లు, మరియు కొత్త పెన్షన్లు, 180 మంది లబ్ధిదారులకు, ఇవ్వనైనది. అని తెలియజేశారు. మరియు వికలాంగుల కోట కింద ఇద్దరు లబ్ధిదారులకు 50 వేల చొప్పున ఉపాధి నిమిత్తం వడియారం మరియు రెడ్డి పల్లి వారికి మంజూరు చేయడమైనది అని తెలిపినారు. ఐకెపి ఏపిఎం మాట్లాడుతూ మూడు రకాల సేవలలో బ్యాంకు లింకేజీ ద్వారా 558 సంఘాలకు 401757 రుణాలు వడ్డీ లేని రుణాలు 736 సంఘాలకు ఒక కోటి 38 లక్షల 88000 తిరిగి వచ్చినాయి మరియు 13,834 చీరలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మరియు ప్రభుత్వం నుండి ఆర్టిసి బస్సు మరియు గోడౌన్ మంజూరు చేయడం జరిగింది అని తెలియజేశారు పోలీస్ శాఖ అధికారి మాట్లాడుతూ రోడ్డు భద్రత కమిటీలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది. యాక్సిడెంట్లు నివారించుటకు ప్రతి అభ్యర్థి హెల్మెట్ ను ధరించాలని మరియు మద్యం సేవించి బళ్ళు నడపద్దని చిన్న పిల్లలకు బైకులు ఇవ్వద్దని సంబంధిత అధికారులు తెలిపినారు. విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ కాంట్రాక్టు ద్వారా 1380 2008 అభ్యర్థులను నియమించడం జరిగింది. అని తెలిపినారు. మరియు 4454 మందికి పదోన్నతి ఇవ్వడం జరిగింది 34706 మంది ఉపాధ్యాయులను బదిలీ చేయడం జరిగింది. అని టెట్ పాస్ కాని వారు అందరూ కూడా బి.ఎడ్ మరియు డీఎడ్ ప్రతి సంవత్సరం రెండుసార్లు టెట్ నిర్వహించబడుతుందని, ఉపాధ్యాయులు పరీక్షలు రాస్తున్నారని మరియు వేసవి సెలవులలో 1,12,822 మందికి, శిక్షణ ఇవ్వడం జరిగిందని, తెలియజేశారు. మహాత్మా ఉపాధి పథకం ద్వారా సంబంధిత అధికారి మాట్లాడుతూ మండలంలోని జాబ్ కార్డులు 9554 కూలీలు 17915 2024 25 లో పని దినములు 2,54,519 మరియు 2025 26 లో 14476 పని దినములు 2024 25 లో 49 క్యాటిల్ షెడ్లు 2025 26 లో భాగంగా 26 క్యాటిల్ షెడ్ లు పూర్తి చేయనైనది. మండలంలో 13 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు మరియు ఎంపీడీవో గారు మాట్లాడుతూ 40 మందికి ఒక మేట్ ఉండాలని తెలియజేశారు మిషన్ భగీరథ ఏఈ మాట్లాడుతూ మండలంలోని 10274 కనెక్షన్లు ఉన్నాయని 78 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు మరియు 58 త్రీఫేస్ మోటర్లు నడుస్తున్నాయని ట్యాంకులలో ఉన్న మెట్లు రిపేరు చేయించాలని తెలియజేశారు.ఇరిగేషన్ ఏఈ , మాట్లాడుతూ చెరువులను, జాగ్రత్తగా చూసుకోవాలని చేగుంట మరియు వడియారం చెరువులు, పొల్యూట్ అవుతున్నదని, చెరువులలో ఎఫ్టిఎల్ బౌండరీలు, చేపిస్తామని తెలియజేశారు. పశువులకు, పక్షులకు, ఇబ్బంది కాకుండా చెరువులను, చూసుకోవాలని, సుప్రీంకోర్టు ద్వారా ఇచ్చిన ఆదేశాలను పాటించాలని తెలిపినారు. పంచాయతీరాజ్ శాఖ అధికారి మాట్లాడుతూ, సి ఆర్ ఆర్ ద్వారా బీటీ రోడ్డుకు ఒక కోటి 90 లక్షలు ఎస్ బి ఎం ద్వారా సోక్ పిట్లకు 16 వేల చొప్పున మరియు ఈజీఎస్ ద్వారా మూడు గ్రామ పంచాయతీ బిల్డింగ్ లకు 60 లక్షల రూపాయలు మంజూరు. అయ్యాయని తెలియజేశారు. ఐ సి డి ఎస్ అధికారి మాట్లాడుతూ గర్భవతులు 2410 బాలింతలు 946 మరియు బాలామృతం ఇవ్వడము జరుగుతుందని తెలియజేశారు. ప్రీ స్కూల్లో భాగంగా నూతన సిలబస్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ప్రొటెక్షన్ కమిటీ ద్వారా యూనిఫామ్స్ అందించడం జరిగిందని అంగన్వాడీ టీచర్లకు త్వరలో మొబైల్స్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. పశు సంవర్ధన శాఖ అధికారి మాట్లాడుతూ, 884 పశువులకు వ్యాక్సినేషన్ మరియు 1603 పశువులకు గాను ట్రీట్మెంట్ చేయడం జరిగిందని తెలిపినారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మాట్లాడుతూ, గర్భవతులను ప్రవేట్ హాస్పిటల్కు వెళ్లకుండా ప్రభుత్వాసుపత్రిలో నార్మల్ డెలివరీ చేయించాలని తెలియజేశారు. పుట్టిన బిడ్డకు ఇమ్యునైజేషన్ వ్యాధులు రాకుండా టీకాలు వేస్తున్నామని 15 సంవత్సరాలలోపు హెచ్పీవీ వ్యాక్సిన్ ఆడపిల్లకు ఇవ్వడం జరుగుతుందని వేసవిలో బయటకు వెళ్లే వాళ్ళు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉపయోగించాలని అందుబాటులో ఉన్నాయని 9 నుంచి 4 వరకు డ్యూటీలో, ఉంటామని మరియు నాలుగు నుండి ఐదు వేలకు ఒక సబ్ సెంటర్ ఉంటది, అని ఆశ వర్కర్లు ద్వారా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, తెలియజేశారు. సోమల తండా సర్పంచ్ మాట్లాడుతూ, 20060 మీటర్ల డ్రైనేజ్ ఇబ్బంది ఉన్నదని తెలియజేసినారు మరియు రెడ్డిపల్లి సర్పంచ్ మాట్లాడుతూ, కరెంటు సమస్య గురించి తెలియజేశారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక తో మెరుగైన పాలన..

మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ....

మున్సిపల్, మండల పరిషత్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశం...

హాజరైన గ్రంథాలయ, మార్కెట్ చైర్మన్. అంతటి అన్నయ్య గౌడ్, మినపల ప్రకాష్ రావు..



**సుల్తానాబాద్, ఏప్రిల్ 16 (నినాదం):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో ద్వారా ప్రజల సూచనలతో మెరుగైన పాలన, సమస్యలు పరిష్కా రం అవుతాయని మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ స్పష్టం చేశారు. గురువారం ప్రజా పా లన - ప్రగతి ప్రణాళికలో భాగంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని నరహరి యశోద ఫంక్షన్ హాల్ లో మున్సిపల్, మండల పరిషత్ ఆధ్వర్యం లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణలో నూతన ప్రభు త్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలన పేరిట పాలన కొనసాగుతుందని, ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పింఛన్లు, గృహ జ్యోతి, 500 రూపాయ లకు గ్యాస్ సిలిండర్, ఇందిరా మహిళా శక్తి పేరిట వడ్డీ లేని రుణాలు వంటి పలు సంక్షేమ కార్యక్ర మాలను అమలు చేస్తోందని తెలిపారు.ప్రభు త్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి ప్రజా పాలన ప్రగతి ప్ర ణాళిక పేరుతో 99 రోజుల కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నామని, ప్రజల నుండి సూచనలు స్వీకరిం చి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అ మలు చేయడం జరుగుతుందని తెలిపారు. ము న్సిపల్ వార్డుల్లో ప్రజలకు ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి పరిష్కరించేందుకు అధి కారులు కృషి చేయాలని, ప్రభుత్వ పథకాల అమ లు లో లోపాలు ఉంటే వెంటనే యంత్రాంగం దృ ష్టికి తీసుకురావాలని సూచించారు. సీఐ సుబ్బారె డ్డి మాట్లాడుతూ,రోడ్డు భద్రతపై అవగాహన క ల్పించేందుకు ప్రభుత్వం "ఏరైవ్-ఏలైవ్" కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణ, ఓవర్ స్పీడింగ్ తగ్గించడం, హెల్మె ట్, సీట్ బెల్ట్ ధరించడం వంటి ట్రాఫిక్ నియమాల ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూ చించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్యదర్శనరావు, డి ఎల్ వో దేవికా దేవి, తహసిల్దార్ బషీరుద్దీన్, సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్ర కుమార్ పాటు మున్సి పల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, ఎంఈఓ రాజయ్య, పాలక మండలి కౌన్సిలర్లు, మండలంలోని సర్పంచులు, వివిధ శాఖల మండల అధికారులు ప్రజాప్ర తిని ధులు, వెప్మా సీఏలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 17 ఏప్రిల్ 2026


## రాంపల్లిలో అంబేద్కర్ జీవిత చరిత్ర ఆధారంగా సంఘోష్టి చర్చ కార్యక్రమం



**కీసర, ఏప్రిల్ 16, (నినాదం) :** భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వారోత్సవాల భాగంగా రాంపల్లిలో నాగారం డివిజన్ అధ్యక్షుడు కొండబోయిన నాగరాజ్ ఆధ్వర్యంలో 198 బూత్ అధ్యక్షులు పొడవొల్ల రఘు రాంపల్లి నివాసంలో అంబేద్కర్ జీవిత చరిత్ర ఆధారంగా సంఘోష్టి చర్చ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ రాజ్యాంగం అనే శక్తివంతమైన ఆయుధం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాల ప్రజలకు రాజకీయంగా, ఉద్యోగ అవకాశాల్లో సమాన హక్కులు కల్పించారని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పేదలు, బలహీన వర్గాలు, ఆపదలో ఉన్న వారిని కులమత భేదాలు లేకుండా ఆదుకోవాలని సూచించారు. గతంలో ఉన్న అంటరానితనం, అస్పృశ్యత వంటి సామాజిక అన్యాయాలను రాజ్యాంగం ద్వారా తగ్గించి సమానత్వానికి పునాది వేసిన మహానుభావుడని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి చేసిన అంబేద్కర్ పంచ తీర్థాలను ప్రస్తావిస్తూ---జన్మభూమి -- (మధ్యప్రదేశ్), శిక్షా భూమి -- లండన్ (యూకే), దీక్షా భూమి -- నాగ్‌పూర్ (మహారాష్ట్ర), చైత్య భూమి -- ముంబై (మహారాష్ట్ర), మహాపరినిర్వాణ స్థలం – – ఢిల్లీ (అలీపూర్ రోడ్)---వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని అందరూ సమసమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తరిగొప్పుల బలరాం, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకుడు నక్క కిషోర్ గౌడ్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మంచాల మహేందర్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, ఏనుగు మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎలసాని నాగరాజ్ యాదవ్, రామారం గిరి గౌడ్, కార్యదర్శులు బోల్లపు సురేందర్ రెడ్డి, పోదవళ్ళ రవి, సూర్య శేఖర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు చెట్లపల్లి నర్సింగ్, వినయ్ రెడ్డి, కత్రోజు అశోక్ చారి తదితరులు పాల్గొన్నారు.

## రూ 3 లక్షల 80 వేలు ధర పలికిన కొబ్బరికాయలు వేలం



**మల్కాజిగిరి, ఏప్రిల్ 16 (నినాదం) :** ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి కె వెంకన్న, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి సమక్షంలో గురువారం కొబ్బరి కాయలు, పూజ ద్రవ్యాలు అమ్ముకొనుటకు వేలం పాట ను నిర్వహించారు. ఒక సంవత్సర కాలం పరిమితి గల వేలం పాటలో పాల్గొన్న పాటదారులలో అత్యధిక వేలం పాట ను యాదమ్మ రూ 3 లక్షల 80 వేల (అక్షరాల మూడు లక్షల ఎనభై వేలు) కు కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్ముకోనుటకు వేలం పాటను కైవసం చేసుకున్నారు. తేది 15మే 2026 నుంచి వచ్చే సంవత్సరం 16మే 2027 వరకు పాట అమలులో ఉంటుందని, పాట సమయంలో సూచించిన నిబంధనలకు లోబడి అమ్ముకోవాలని ఆలయ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు, డా తులసి వెంకట రమణా చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ సభ్యులు సానాది శంకర్, హేమంత్ కుమార్, పి గణేష్(కన్నా), సంజీవ్, రవీంద్రారెడ్డి, అనిత, పద్మావతి, సురేష్ సింగ్, భక్తులు కామేష్ రావు, లక్ష్మణ్, పద్మావతి, వెంకటాచారి, ఏం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గుర్రపు డెక్క తొలగింపు పనులు వేగవంతం చేయాలి

### కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, ఏప్రిల్ 16( నినాదం) :** చెరువులలో గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమం వేగవంతం చేయాలని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. అల్వాల్ కొత్తచెరువు లో పెరిగిన గుర్రపు డెక్క తొలగింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంట మాలజీ అధికారులను కోరిన అల్వాల్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి. చెరువులలో విపరీతంగా గుర్రపు డెక్క పెరిగి దోమల వృద్ధికి కారణమవుతున్నందున మొక్కలను తొలగించే పనులు శీఘ్రతరం చేయాలని ఆమె కోరారు. దోమల బెడద ,నీటి కాలుష్యం వలన ప్రజానీకం ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ గణేష్ , బాల్ రెడ్డి ,సాజిద్, భాస్కర్ స్థానికులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను తీర్చిన 12వ వార్డు కౌన్సిలర్ మమ్మద్ షరీఫా బేగంఖాజా



**చేర్యాల ,ఏప్రిల్ 16 (నినాదం) :** చేర్యాల పట్టణ కేంద్రంలో 12వ వార్డు మున్సిపల్ పరిధిలో గత కొన్ని రోజులుగా నీటి సమస్యతో బాధపడుతున్న వార్డు ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఈరోజు పాత మసీదు (ఒంటి కొమ్ము మసీదు) ప్రాంతంలో వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షరీఫా బేగం ఖాజా గారి ఆధ్వర్యంలో బోరువేయడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముస్త్యాల అరుణ వైస్ చైర్మన్ మేడిశెట్టిఉమా కౌన్సిలర్లు కమలాపురం గీతాంజలి కొమ్ము రాజేశ్వరి నిమ్మసుప్రజ రాజీవ్ వెలుగుల దుర్గయ్య.పొతిగంటి ప్రసాద్ సురేష్.విరబత్తిని సదానందం చేర్యాల మాజీ జడ్పిటిసి కొమ్ము నరసింహారావు. మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి ఖాజా. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్. మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటయ్య గౌడ్. శని గారి బిక్షపతి. తుమ్మలపల్లి సంతోష్.శనిగారి లక్ష్మణ్. బడే మియా. అంబటి అంజయ్య గౌడ్. చింటు.ఎండి నవాజ్. మరియు వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్ కాలనీ నుండి వెళ్లే ప్రధాన రహదారిని వెంటనే వెడల్పు చేయాలి

### రామగాళ్ల నరేష్ సిపిఐ చేర్యాల మండల సహాయ కార్యదర్శి



**చేర్యాల,ఏప్రిల్ 16 (నినాదం) :** చేర్యాల అంగడి బజార్ నుండి అంబేద్కర్ నగర్ కాలనీ మీదుగా ఆకునూరు నంగునూరు హుస్నాబాద్ వరకు ఉన్న ప్రధాన రహదారినీ వెంటనే వెడల్పు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చేర్యాల మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ కాలనీ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించి ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు వెంటనే ఆర్ అండ్ బి అధికారులు మరియు మున్సిపల్ శాఖ వారు స్పందించి రోడ్డును వెడల్పు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ నిరసకార్యక్రమంలో సిపిఐ మండల కమిటీ సభ్యులు చుంచు అశోక్, ముస్త్యాల కనక బాబు, షేక్ యాసిన్, గిరిక అభినవ్, కాలిని వాసులు గుడ్ల బాబు, భూమిగారి సిద్ధవ్వ, నాగిని రాములు, పాముల పరమేష్, ఎర్ర మైసగళ్ళ మల్లయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి అక్రమ ఆక్రమణలను తొలగింప చేసిన ఉపక్రమిస్తే శ్రీపాద రామేశ్వర్





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (నినాదం) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం గాజులరామారం సర్కిల్ ముతామేస్త్రి నగర్ నుండి గాజులరామారం వెళ్లే రహదారిలో రహదారి అక్రమ ఆక్రమణలను సిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది సహాయంతో తొలగింప చేశారు. సర్కిల్ పరిధిలో రహదారులపై అక్రమ ఆక్రమణలు చేసినచో చట్టపరమైన చర్యలు తప్పని ఉప కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ ఏసిపి సుమిత్ర , టి పి ఎస్ మచ్చేందర్, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, లా అండ్ ఆర్డర్ సిబ్బంది పాల్గొన్నారు.



## సంతల మూసివేత చిరు వ్యాపారులు బజార్ పాలు

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లిన రామకృష్ణారెడ్డి



**రాజేంద్రనగర్, ఏప్రిల్16 (నినాదం):** నాసింగి సర్కిల్ పరిధిలోని మణికొండ ప్రాంతంలో నిలిపివేసిన వారాంతపు సంతల వలన చిరు వ్యాపారులు బజారు పాలయ్యారు. సంతలను తిరిగి ప్రారంభించాలని గురువారం కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ రెడ్డి, శ్రావణ్,గంగాధర్ లు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సానుకూలంగా స్పందించారు. సంతల నిర్వహణలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతల వల్ల రోడ్లపై రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసుకోవాలి. కూరగాయల వ్యర్థాలను, చెత్తను రోడ్లపై వేయకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. ప్రజలకు, మున్సిపల్ అధికారులకు ఇబ్బంది కలగకుండా క్రమశిక్షణతో సంతలను నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ వెంటనే డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి తో ఫోన్లో మాట్లాడారు. చిన్న వ్యాపారుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని, తగిన జాగ్రత్తలతో సంతల నిర్వహణకు అనుమతించాలని సూచించారు.

## విద్యుత్ కార్మికుల సమ్మెకు బిఆర్ఎస్ మద్దతు : కార్తీక్ రెడ్డి



**రాజేంద్రనగర్, ఏప్రిల్16 (నినాదం):** తెలంగాణ రాష్ట్రం విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న అర్జున్ ఉద్యోగులు ఆరు ప్రధాన డిమాండ్లతో ఆందోళన బాట పట్టారు తొమ్మిది రోజులు గా విధులను బహిష్కరించి సమ్మెను కొనసాగిస్తున్నారు.ఆరు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం యజమాన్యం తక్షణమే అమలు చేయాలంటూ పది యూనియన్లు జాయింట్ యాక్షన్ కమిటీగా తెలంగాణ విద్యుత్ అర్జిన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పడి ఆందోళన చేపట్టారు. గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. "సమాన పనికి సమాన వేతనం" ఇవ్వాలని కోరుతూ ఆరు ప్రధాన డిమాండ్లతో ఇబ్రహీంబాగ్ డివిజన్ ఆఫీసు, రాజేంద్రనగర్ డివిజన్ ఆఫీసుల ముందు కార్మికులు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, విద్యుత్ రంగం పురోభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్టిసన్ల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం తగదని అన్నారు. ప్రాణాలకు తెగించి పని చేస్తున్న కార్మికులకు వేతనాల విషయంలో న్యాయం జరగాలని, వారి డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నార్సింగి మున్సిపల్ అధ్యక్షుడు, విష్ణువర్ధన్ రెడ్డి, రాజేంద్రనగర్ మైనార్టీ ఇన్చార్జ్, ముక్తార్, గణేష ముదిరాజ్,శ్రీకాంత్ రెడ్డి, చిరంజీవి, రాజు, విద్యుత్ కార్మికులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

## వేసవిలో నీటి ఎద్దడి రాకుండా తగు చర్యలు చేపట్టండి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్, ఏప్రిల్ 16( నినాదం) :** వేసవిలో నీటి ఎద్దడి రాకుండా తగు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులకు వినతిపత్రం అందజేశారు త్రాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి జలమండలి ఎండీతో ఎమ్మెల్యే సమావేశం గురువారం మల్కాజ్‌గిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి, జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అశోక్ రెడ్డి, ఐఏఎస్ ని ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో నెలకొన్న త్రాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డివివరంగా తెలియజేశారు. ముఖ్యంగా మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని హెడ్ కాలనీల ట్రంక్ మైన్ పనులకు ఇప్పటికే మంజూరైన నిధులను తక్షణమే విడుదల చేసి పనులు వేగవంతం చేయాలని కోరారు.దీనిపై స్పందించిన జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అశోక్ రెడ్డి సమస్యలను సానుకూలంగా పరిగణిస్తూ, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి , బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, పవన్, తిరుపతి రావు, నర్సింగ్ రావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల గోడు పట్టదా?

### కాంగ్రెస్ ప్రభుత్వంపై తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 16( నినాదం):** తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ గత 9 రోజులుగా రాజేంద్రనగర్ నియోజకవర్గం, ఏక్తా కాలనీ (శివరాంపల్లి) లో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి గురువారం భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి నిరసనలో పాల్గొని కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి మోసం చేసిందని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తోందని శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. "ఆర్టిజన్ కార్మికులు అంటే ఎవరు?" అని ప్రశ్నించే స్థాయికి ప్రభుత్వం దిగజారడం వారి అహంకారానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు. కార్మికుల కష్టం – ప్రభుత్వ నిర్లక్ష్యం: ఎండనక, వాననక, ప్రాణాలకు తెగించి విద్యుత్ సరఫరా కోసం క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. కార్మికులు లక్షల రూపాయల జీతాలు అడగడం లేదని, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల వలె తమకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు కల్పించాలని మాత్రమే కోరుతున్నారని స్పష్టం చేశారు."ఆర్టిజన్ కార్మికులకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుంది. ప్రభుత్వం తక్షణమే దిగివచ్చి వారిని రెగ్యులరైజ్ చేయాలి, లేని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తాం." ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ జేఏసీ సభ్యులు కే. రాజు, ఎన్. స్వామి (చైర్మన్ & కన్వీనర్), డివిజన్ బాడీ సభ్యులు ఖాజా పాషా, సీతారాం నాయక్, మహమ్మద్ జహంగీర్, రాములు, నాగే ఓశ్వరరావు, వెంకటరమణ, జనార్ధన్, బొమ్మరాజు, నరసింహ, మధుసూదన్ రెడ్డి, శంకర్ రెడ్డి జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లను అత్యధిక జనాభా వర్గంగా ప్రకటించడం చారిత్రాత్మకం

### కోకాపేటలో ముఖ్యమంతి రేవంత్ రెడ్డి కి చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం



**అల్వాల్, ఏప్రిల్ 16 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌లను రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన వర్గంగా అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో, ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ కోకాపేటలోని ముదిరాజ్ ఆత్మగౌరవ భవన స్థలం వద్ద ఘనంగా పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబా పూలే, రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ, కులగణన ద్వారా ముదిరాజ్ సమాజ స్థాయిని స్పష్టంగా గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇది కేవలం గణాంకాల ప్రకటన మాత్రమే కాకుండా, సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న గుర్తింపునకు నాంది పలికిన చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం, అనంతరం కులగణన నిర్వహించి ముదిరాజులే అత్యధిక జనాభా కలిగిన వర్గమని ప్రకటించడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఈ క్రమంలో ముదిరాజ్ సమాజాన్ని బీసీ–డి నుండి బీసీ–ఏ కేటగిరీకి మార్చే చర్యలు త్వరలోనే అమలు అవుతా యని ఆశాభావం వ్యక్తం చేశారు.కులగణన ప్రక్రియ పూర్తయ్యే వరకు కృషి చేసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ గౌడ్ల పాత్రను ప్రత్యేకంగా అభినందించారు. వారి కృషి వల్లే ముదిరాజ్ సమాజం గర్వంగా తలెత్తుకునే స్థితికి చేరుకుందని తెలిపారు.ముదిరాజ్ సమాజం ఐక్యంగా ముందుకు సాగితే విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో మరింత అభివృద్ధి సాధ్యమని చైర్మన్ స్పష్టం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు మహాత్మా జ్యోతిబా పూలే చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. కులగణన వివరాల నేపథ్యంలో బీసీ కమిషన్ తక్షణమే స్పందించి ముదిరాజ్‌లను బీసీ–డి నుండి బీసీ–ఏ కేటగిరీకి మార్చేందుకు అవసరమైన చర్యలు ప్రారంభించాలని కోరారు. సమాజానికి న్యాయం జరిగే దిశగా ప్రభుత్వం త్వరలో శుభవార్త అందిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు.ముదిరాజ్ సమాజ అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, తనపై నమ్మకం ఉంచి చైర్మన్ బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి. వెంకటేష్ ముదిరాజ్, జగన్మోహన్ ముదిరాజ్ (మాజీ ఐఏఎస్), తలారి మల్లేష్ ముదిరాజ్ (గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్), చొప్పరి శంకర్ ముదిరాజ్, పిట్ల మోహన్ ముదిరాజ్, బలరాం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. ముదిరాజ్ సమన్వయ కమిటీ నాయకులు, ప్రముఖులు, కులస్థులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆర్టీజన్లతో చర్చలు జరపి సమస్యలు పరిష్కరించి, సమ్మెను విరమింపజేయాలి

### సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం



**మల్కాజిగిరి, ఏప్రిల్ 16 (నినాదం) :** తమ సమస్యలను పరిష్కరించాలని తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్న ఆర్టిజన్ల కు గురువారం ఉదయం మౌలాలి హౌసింగ్ బోర్డ్ లోని డిఈ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న ఆర్టిజన్ల నిర్వహిస్తున్న సమ్మె కి సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి సత్యం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ అశోక్, జిల్లా కమిటీ సభ్యులు ఎన్ శ్రీనివాస్, నాయకులు పి గణేష్, బాబురావు లు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 19వేల మంది ఆర్టిజన్లు, 1400 మంది ఆన్ మెన్, పీస్ రేట్ కార్మికులు గత తొమ్మిది రోజుల నుండి సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం సరికాదని, వారి డిమాండ్లను సహేతుకమైనవని వారితో చర్చలు జరిపి పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కానీ దురదృష్టవశాత్తు రాష్ట్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా సమ్మె చేస్తున్న కార్మికులపై ఎస్మా ప్రయోగించటం, డిస్మిస్ చేస్తామని, చార్జిషీట్లు ఇస్తూ బెదిరించడంసరికాదని, మాది ప్రజా పాలన అని చెప్పుకునే రేవంత్ రెడ్డి సర్కార్ ఇది తగదని హితవు పలికారు. సమ్మెలపై నిర్బంధాన్ని ప్రయోగించిన గత పాలకు లకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందన్నారు. కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. దేశంలోనే అత్యధిక జీతం తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మికుల జీతాలు గురించి ఎందుకు ఆలోచించరని నిలదీశారు. ఒక్కసారీ ఎమ్మెల్యే అయిన వారు ప్రతి నెల 50,000 పెన్షన్ తీసుకుంటుందన్నారు మరి జీవితాంతం శ్రమ చేసే, బతుకులు చీకటిలో ఉన్నా అందరికీ వెలుగునిచ్చే ఆర్టిజన్లకు ఎందుకు పెన్షన్లు ఇవ్వరని ప్రశ్నించారు. ఆర్టీజన్ల న్యాయ సమ్మతమైన సమ్మెకు సిపిఎం తమ సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భేషజాలకు పోకుండా సత్వరమే ఆర్టీజన్లతో చర్చించి వారి సమస్యలు పరిష్కరించాలని తద్వారా సమ్మెను విరమింపజేయాలని కోరారు. పట్టుదలగా సమ్మెను కొనసాగిస్తున్న జేఏసీ నాయకత్వానికి అభినందనలు తెలియజేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.అశోక్ మాట్లాడుతూ న్యాయ సమ్మతంగా సమ్మె చేస్తున్న కార్మిక వర్గంపై తమది ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ ఆర్టిజన్ల సమ్మె పై నిర్బంధం ప్రయోగించటం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే పార్టీ జనులతో చర్చించి సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా సంఘీభావం కూడగట్టి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 17 ఏప్రిల్ 2026


# జిల్లా ప్రధాన అధికారి కారు నిర్లక్ష్యమే ప్రధాన కారణమా?

**అశ్వారావుపేటలో ఘోర రోడ్డు ప్రమాదం**

**ఇద్దరు మృతి, ఇద్దరి పరిస్థితి విషమం**

**రక్తమయమైన జాతీయ రహదారి**

**ఈ ఘోర రోడ్డు ప్రమాదానికి జిల్లా ప్రధాన అధికారి కారే ప్రధాన కారణం అని గుసగుసలు**

**స్థానిక కెమిలాయిడ్స్ కార్మికులు దుర్మరణం**

**మరి బాధితులను ఆదుకునేది ఎవరు...?**

**కెమిలాయిడ్స్ ఫ్యాక్టరీకి ప్రమాద బీమా లాంటి సౌకర్యాలు ఉన్నాయా?**





**అశ్వారావుపేట, ఏప్రిల్ 16 (నినాదం) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ భారీ రోడ్డు ప్రమాదంలో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఖమ్మం రోడ్డు నుండి అశ్వారావుపేట వైపు వస్తున్న లారీ, ట్రాక్టర్ను బలంగా ఢీకొట్టడం వల్ల ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. అదే ట్రాక్టర్ పై ఉన్న మరో ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదానికి గురైన ట్రాక్టర్ స్థానిక కెమిలాయిడ్స్ ఫ్యాక్టరీకి చెందినది. ఈ ఘటనలో పరిశ్రమలో పనిచేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ చిట్లూరి కృష్ణయ్య (57), కొవ్వాసి నాగరాజు(25) మరో ముగ్గురు సహచరులతో కలిసి ట్రాక్టర్ పై పరిశ్రమలోని వ్యర్థాలను పారబోసేందుకు వెళుతున్న క్రమంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. లారీ అతివేగంతో ట్రాక్టర్ను ఢీకొట్టడం వల్ల చిట్లూరి కృష్ణయ్య నాగరాజులు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు.

**ప్రమాదానికి ప్రధాన కారణం జిల్లా అధికారేనా ?**

స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపంలో జాతీయ రహదారి పైన జరిగిన భారీ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఈ ప్రమాదంలో ప్రధాన కారణంగా జిల్లా అధికారి తప్పిదం ఉందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అదే సమయంలో అశ్వారావుపేట కు వచ్చిన జిల్లా అధికారి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలోకి వెళ్లే ప్రయత్నంలో కారు హఠాత్తున తిప్పి బ్రేక్ వేయడంతో, అటుగా వస్తున్న ఆటో హఠాత్తుగా ఆగడం, ఆ ఆటోని వేగంతో వస్తున్న ఒక లారీ ఢీకొట్టగా ఆటో వెళ్లి ఆ యొక్క జిల్లా అధికారి కారును ఢీ కొట్టింది. లారీ డ్రైవర్ పక్కకు అదే అతివేగంతో తిప్పడం వల్ల అదే సమయంలో అటుగా వస్తున్న కెమిలాయిడ్స్ లోడుతో ఉన్న ట్రాక్టర్ను ఢీకొట్టడం జరిగింది. ఈ భారీ ప్రమాదంలో కెమిలాయిడ్స్ కు చెందిన ఐదుగురు కార్మికులు ఆ ట్రాక్టర్ లో ఉన్నారు. వారిలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి విషమంగా ఉందని తెలిపారు. మరి అధికారి నిర్లక్ష్యానికి భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ఇందుకుగాను తగిన చర్యలు ఏ విధంగా ఉండబోతున్నాయి, అనే ఆలోచనలు చూసిన వారిలో కలుగుతున్నాయి. నిన్ననే జరిగిన 'ఎరైవ్ ఎలైవ్' ప్రోగ్రాంలో కూడా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు రోడ్డు ప్రమాదాల గురించి వివరించడం జరిగింది. మరి ఆ రోడ్డు ప్రమాదం ఒక అధికారి వల్లనే జరిగితే, తదుపరి చర్యలు ఎలా ఉండబోతున్నాయో వేచి చూడాలి మరి.

**కెమిలాయిడ్స్ వంటి పరిశ్రమకు ప్రమాద బీమా ఉంటుందా ..?**

అశ్వారావుపేట మండల కేంద్రంలో ఎన్నో సంవత్సరాలుగా నడుస్తున్న కెమిలాయిడ్స్ పరిశ్రమ లో పనిచేసే కార్మికులు ఎన్నో యంత్రాల మధ్య ప్రమాదకరమైన పనుల్లో చేస్తుంటారు. మరి ఇటువంటి ప్రమాదకరమైనటువంటి యంత్రాల పరిశ్రమలో చేసే కార్మికులకు కనీస ప్రమాద బీమా ఉంటుందా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదకరమైనటువంటి ఎలాంటి పరిశ్రమ అయినా, అక్కడ పని చేస్తున్నటువంటి కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలి. మరి నేడు జరిగిన భారీ రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇద్దరు కార్మికులకు ఈ ప్రమాద బీమా తప్పనిసరిగా అందించాలని, వారి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

---

సంక్షేమ పథకాలు

## నిరుపేదలకు అందేలా పనిచేయాలి



**వలిగొండ, ఏప్రిల్ 16 (నినాదం):** అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని మండల ప్రత్యేక అధికారి జగన్నాథరావు అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు మండల స్థాయి అధికారులతో 99 రోజుల ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు చివరి లబ్ధిదారుకు అందించాలని, వివిధ గ్రామాల సర్పంచులు అభివృద్ధిపై లేవనెత్తిన ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి, తహసిల్దార్ దశరథ, ఎంపీఓ ప్రేమలత, మార్కెట్ చైర్మన్ బీమా నాయక్, ఎంఈఓ సుంకోజు భాస్కర్, ఎంపీఓ అంజనీదేవి, డాక్టర్ జ్యోతి, విద్యుత్ ఏఈ నరసింహ, పంచాయతీరాజ్ ఏఈ సందీప్ రెడ్డి, హౌసింగ్ ఏఈ కిరణ్, ఆర్ డబ్ల్యూస్ ఏఈ రమ్య వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కాలని మోకాళ్లపై మెట్లెక్కిన అభిమాని



**మునుగోడు, ఏప్రిల్ 16 నినాదం:** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై తనకున్న వీరాభిమానాన్ని చాటుకున్నారు. మునుగోడు నియోజకవర్గం,నాంపల్లి మండలం. ముష్టిపల్లి గ్రామానికి చెందిన లింగస్వామి. తన అభిమాన నాయకుడికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కాలని కాంక్షిస్తూ ఆయన అత్యంత కఠినమైన మొక్కును చెల్లించుకున్నారు. ముష్టిపల్లి గ్రామం నుండి నార్కట్పల్లి మండలం లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చెరువుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వరకు లింగస్వామి పాదయాత్ర చేపట్టారు. రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ యాత్ర సాగించారు. చెరువుగట్టు చేరుకున్న అనంతరం, లింగస్వామి గుట్టపై ఉన్న స్వామివారి సన్నిధికి మోకాళ్లపై మెట్లు ఎక్కుతూ వెళ్లారు. ఎండ ను సైతం లెక్కచేయకుండా భక్తితో,తన నాయకుడిపై ఉన్న ప్రేమాభిమానాలతో ఈ కఠినమైన మొక్కు ను పూర్తి చేశారు. అనంతరం, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కితే మునుగోడు నియోజకవర్గంతో పాటు జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని, ఈ సందర్భంగా అభిమానులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై సమీక్షా సమావేశం




**కమలాపూర్ ఏప్రిల్ 16(నినాదం):** మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం మండలపరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతిప్రణాళిక పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామల సర్పంచులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవిందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విషయంలో అధికారులదే కీలక పాత్ర అని అన్నారు. ఇందుకు గ్రామాల సర్పంచ్ లు సహకరించాలని కోరారు. పారదర్శకతతో నిబద్ధతతో పనిచేసే ప్రభుత్వానికి అధికారులు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కమలాపూర్ మండలంలో పేదలకు పంపిణీ చేయవలసిన 370 డబుల్ బెడ్ రూమ్ గృహములను అతి త్వరలో లబ్ధిదారులకు పంపిణీ చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం ప్రత్యేక అధికారి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, తహసీల్దార్ సురేష్, విద్యాశాఖ, పోలీస్ శాఖ ,గృహ నిర్మాణ శాఖ ,వ్యవసాయ శాఖ అధికారులు,పలు గ్రామాల సర్పంచ్లు ,పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమ స్ఫూర్తిదారుడు దళితరత్న అవార్డు గ్రహీత ఇటికల బిక్షపతి

**-దళిత అవార్డు గ్రహీత ను ఘనంగా సన్మానం**



**చేవెళ్ళ ఏప్రిల్ 16 (నినాదం):-** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ ఏప్రిల్ 14 2026 జయంతి సందర్భంగా రవీంద్ర భారతి ఆడిటోరియం లో రాష్ట్ర మహనీయుల కమిటీ వైస్ చైర్మన్ బైరి వెంకటేష్ చేతులమీదుగా తెలంగాణ రాష్ట్ర మాస్తి హక్కుల పోరాట సమితి కన్వీనర్ ఇటిక్యాల బిక్షపతికి దళితరత్న అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గురువారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవన్ లో విద్యార్థి సంఘాల నాయకులు చేవెళ్ల మండలం, అంతారం గ్రామ యువ నాయకుడు మాదిగ నాగేష్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా మాదిగ నాగేష్ మాట్లాడుతూ ఇటిక్యాల బిక్షపతి గత 40 ఏళ్ల నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే రమాబాయి అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ సాహు మహారాజ్ లాంటి మహనీయుల ఆశయ సాధన కోసం కృషి చేసినటువంటి భావాలు గల వ్యక్తి బిక్షపతి అని అన్నారు..విద్యార్థి సంఘ నాయకులు ఖానాపురం రాజేష్, అరుణ్ మాట్లాడుతూ ఇటిక్యాల బిక్షపతి సమాజశాస్త్రంలో ప్రావీణుడై ఎం వి ఎఫ్ ఫౌండేషన్ లో పనిచేస్తూ అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతూ సామాజిక స్ఫూర్తితో సామాజిక ఉద్యమకారుడిగా సమాజ మార్పు కోసం ఎంతో కృషి చేస్తున్నారని. పేద విద్యార్థుల చదువుల కోసం తన వంతు సహాయం చేస్తూ ఇతరులతో కూడా చేయిస్తూ పేద విద్యార్థులు చదువులకు తోడ్పాటునందిస్తున్న గొప్ప గుణగణాలు గల వ్యక్తి మన చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామానికి సంబంధించిన వ్యక్తి ఇటిక్యాల బిక్షపతి ఇలాంటి వ్యక్తికి దళిత రత్న అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని సమాజ సేవలో భాగంగా మరెన్నో అవార్డులు బిక్షపతికి రావాలని అన్నారు.

---

## ఐక్యతకు చిహ్నంగా హిందూ సమ్మేళనం సందర్భంగా బైక్ ర్యాలీ





**పెబ్బేరు ఏప్రిల్ 16 (నినాదం):** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో హిందూ సమ్మేళనం సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీ ఘనంగా జరిగింది. ఉదయం శ్రీ వాసవి మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వివిధ హిందూ సంఘాల నాయకులు హాజరయ్యారు. ముందుగా వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కర్రెమ్మ గుడి వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ బీసీ కాలనీ, సుభాష్ చంద్రబోస్ విగ్రహం, చెలిమిల్లా, కిష్టారెడ్డిపేట ప్రాంతాల మీదుగా కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న యువత హిందూ ధర్మానికి సంబంధించిన నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ర్యాలీని ముగించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో ఆలయాల కమిటీ సభ్యులు, యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. హిందూ సమ్మేళనానికి పీఠాధిపతుల ర్యాలీ - సాయంత్రం కార్యక్రమంలో హిందూ సమ్మేళన సందర్భంగా సాయంత్రం ఆరు గంటలకు విచ్చేయుచున్న పీఠాధిపతులు చౌరస్తా నుంచి ర్యాలీగా కార్యక్రమ స్థలానికి చేరుకోని అనంతరం శ్రీ వాసవి మాత దేవాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొననున్నారు. భారీ ఏర్పాట్లు చేయగా, భక్తులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనే అవకాశం ఉందన్నారు.

## ఉమ్మడి మండలాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశాలు



**అమరచింత, ఏప్రిల్ 16, (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా గురువారం అమరచింత ఆత్మకూరు మండల కేంద్రాలలో మండల సమావేశాన్ని నిర్వహించారు. ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద అమరచింతలోని పద్మశాలి ఫంక్షన్ హాల్. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు హౌసింగ్ ఏడి విట్టోబా హాజరయ్యారు. అమరచింత ఆత్మకూరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ లు వైస్ చైర్మన్ కౌన్సిలర్లు అమరచింతలోని 14 గ్రామాలు ఆత్మకూరు మండలంలోని 13 గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు పాప్ సింగ్ సభ్యులు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ప్రజా పాలనలో ఉమ్మడి మండలాల్లోని గ్రామాలకు చెందిన ప్రజలు ఏ ఏ పథకాల్లో లబ్ధి పొందారు అధికారులు వివరించారు విద్యుత్ శాఖ మహిళా సమైక్య విద్యాశాఖ ఇరిగేషన్ శాఖ వ్యవసాయ శాఖలకు చెందిన అధికారులు ప్రగతి నివేదికను సమావేశంలో చదివి వినిపించారు. సంక్షేమ పథకాలు పొందిన లబ్ధి పొందిన లబ్ధిదారులు ఈ సమావేశంలో తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి జింక సువర్ణ రవి రాధా అరుణ్ కుమార్ సీఐ శివకుమార్ స్సై స్వాతి జయన్న ఉమ్మడి మండలాల తహసిల్దార్లు రవికుమార్, జీకే మోహన్, ఎంపీడీవోలు శ్రీనివాసులు శ్రీపాద మున్సిపల్ కమిషనర్లు నదీమ్ శశిధర్ వివిధ గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం తరలిస్తున్న టాటాఏస్ పట్టివేత

**- 8 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం.. ఒకరిపై కేసు**

**కాటారం, ఏప్రిల్ 16(నినాదం):** మండలంలోని దామెరకుంట జీపీ పరిధిలోని లక్ష్మీపూర్లో పీడీఎస్ బియ్యం తరలిస్తున్న టాటా ఏస్ వాహనం గురువారం పట్టుబడినట్లు ఎస్సై-2 రాజశేఖర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు పీడీఎస్ బియ్యం అక్రమంగా రవాణా జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సీసీఎస్ పోలీసులు గ్రామానికి వెళ్లగా గౌరయ్య అనే వ్యక్తి టాటా ఏస్ వాహనంలో 8 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు గుర్తించారు. ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న గౌరయ్యపై కేసు నమోదు చేసి బియ్యంతో సహా ఆటోను సీజ్ చేసినట్లు ఎస్సై-2 రాజశేఖర్ వెల్లడించారు.

# పౌష్టికాహారంతో పరిపూర్ణ ఆరోగ్యం





**మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్**

**కోరుట్ల, ఏప్రిల్ 16:** మహిళలు, గర్భిణీలు, కిశోర బాలికలు, చిన్నారులకు పోషకాలు ఉన్న సమతుల్య పౌష్టికాహారం అందిస్తే పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ అన్నారు. ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో గురువారం భీముని అంగన్వాడి కేంద్రంలో పోషక పక్వాడ కార్యక్రమశీలో ముఖ్యఅతిథి గా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, 0-6 ఏళ్ల పిల్లలు తీసుకోవాల్సిన ఆహారంపై ఏర్పాటు చేసిన అవగాహన అవగాహన కల్పించారు. పోషణ పక్వాడ అంగన్వాడి కేంద్రంలో పాలిచ్చే తల్లులకు శిశువుల పోషణ పై సంపూర్ణ ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పరిపూర్ణ పోషకాహారం వల్ల కలిగే ఆరోగ్యం గురించి క్షేత్ర స్థాయిలో ప్రజలను చైతన్య పరుస్తున్నమని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల ఎత్తు బరువు చూసి ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేసుకుని సప్లిమెంటరీ పోషకాహార నిపుణులు అవగాహన కిషోర బాలికలకు రక్తహీనత పరీక్షలు జరుపి పోషకాహార ఆహారం అనుభవించడానికి పిల్లలు, గర్భిణీలు, బాలింతలు కౌమార దశ బాలికలు తీసుకోవాల్సిన అంశాలను వివరించారు. జంక్ ఫుడ్ తినకుండా ఇంట్లో తయారు చేసిన ఆహారం తీసుకోవడం మంచిదని 3-6 ఏళ్ల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని అభివృద్ధి మైలురాళ్లు వల్ల అవగాహన కల్పిస్తున్నామని అనంతరం చిన్నారులకు అన్న ప్రాసన అక్షరాభ్యాసం బాలింత లకు, శ్రీమంతాలు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ల చేతుల మీదుగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సిడిపిఓ కాశిపాక మణెమ్మ, సూపర్ వైజర్ అలవాల భారతి, ఏఎన్ఎం పి. శిరీష, జి.అన్నపూర్ణ, ఆశా, అంగన్ వాడి టీచర్లు శీలం హిమగిరి, అన్నం లక్ష్మి, కె ప్రసన్న, వి. ప్రేమలత, సిహెచ్ అరుణ, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు ఓలేపు రమ, ఏడబ్ల్యూహెచ్ బి. సుజాత తదితరులు పాల్గొన్నారు.

# దళారులకు ధాన్యం అమ్మి మోసపోయి గోస పడొద్దు

**-మార్కెట్లో మొక్కజొన్న కొనుగోళ్ళు వేగవంతం చేయాలి**

**-ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలి**

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల, ఏప్రిల్ 16:** మార్కెట్ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి మొక్కజొన్న సంచులను త్వరగా లోడింగ్ పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సంబంధిత అధికారుల కు సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న పంటను విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన రూ. 2400ల మద్దతు ధరలకు అమ్మి సొమ్ము చేసుకోవాలి కానీ దళారుల నమ్మి విక్రయించి మోసపోయి గోస పడొద్దన్నారు. కోరుట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మార్క్ ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి సందర్శించారు. రైతులతో మాట్లాడిన అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మార్క్ ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా ఇంకా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. మొక్కజొన్న సంచులను లోడింగ్ పూర్తి చేయాలని సంబంధిత అధికారులతో ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న పంటను ప్రభుత్వం రూ. 2400 ల మద్దతు ధరలకు అమ్ముకోవాలని దళారుల నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు బస్టాండ్ ఆవరణంలో చలివేంద్రం ప్రారంభం



**పెబ్బేరు, ఏప్రిల్ 16 ( నినాదం):** వేసవి కాలంలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు పెబ్బేరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, రోజురోజుకూ ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో బస్టాండ్కు వచ్చే ప్రయాణికులు తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలను అందించడం మున్సిపాలిటీ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఇకపై పట్టణంలోని ఇతర ముఖ్య కూడళ్లలో కూడా తాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు మరింత సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు జమ్ములమ్మ, పర్వీన్ షకీల్, శివసాయి, తాటికొండ కృష్ణ, భాగ్యలక్ష్మి శివ, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు, యుగంధర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, వినయ్, ఆర్టీసీ కంట్రోలర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పాటించరా?

**దమ్మపేట, ఏప్రిల్ 16(నినాదం):** ప్రోటోకాల్ పాటించకుండా అధికారులు తనని అవమానించారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి మండల సమావేశం నుండి అలిగి వెళ్ళిపోయిన సంఘటన గురువారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాలోకెళ్తే...మండల కేంద్రంలోని మల్లారం రైతు వేదికలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా స్థానిక ఎంపీడీవో రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి పాల్గొన్నారు.

# టిపిసిసి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా లింగన్నపేట మురళి



**మల్హర్, ఏప్రిల్ 16 (నినాదం):** మల్లారం గ్రామానికి చెందిన మురళి టీ.పి.సి.సి (ప్రొ జ జ) జయశంకర్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నిక కావడం ప్రాంతంలో ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా స్థానిక పార్టీ శ్రేణులు, అభిమానులు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు లింగన్నపేట.మురళి, ఎన్నిక ఆయనకు ఉన్న ప్రజాదరణ, పార్టీపై నమ్మకం మరియు నాయకత్వ సామర్థ్యానికి ప్రతీకగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఆయన నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మురళి, మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి మరియు దుద్దిళ్ల శీను బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 17 ఏప్రిల్ 2026

చేపలు రొయ్యల సాగు పై

# విద్యార్థులకు అవగాహన




**అమరచింత, ఏప్రి ల్ 16, (నినా దం):**
చేపలు రొయ్యల సాగు విధానంపై పెబ్బేరు మత్స్య క ళాశాల విద్యా ర్థుల కు కళాశాల ప్రొఫె సర్ డాక్టర్ భాను ప్రకాష్ గురువారం ఆత్మకూరు మం డలంలోని ఆరేపల్లి చెరువు వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారులను ఈ కార్యక్ర మంలో భాగస్వామ్యం చేశారు. చెరువు ల దగ్గర 7రోజులపాటు ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం లో భాగంగా పెబ్బేరు మత్స్య కళాశాల ప్రొ ఫెసర్ డాక్టర్ భాను ప్రకాష్ ఆధ్వర్యంలో 4 సంవత్సరం విద్యా ర్థులకు ప్రాక్టికల్ లో భాగంగా చేపలు,రొయ్యలు సాగు విధానం, వాటికి వచ్చే వ్యాధులు నివారణ చర్యలు తెలంగాణ లో వానామీ కల్చర్" 0 "సెలెనిటీ లో ఎలా వుంది అనే దానిపై అవగాహనా కల్పించారు. విద్యార్థులు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానాలు ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు.

# చిరుధాన్యాల్లో అధిక పోషకాలు

కౌన్సిలర్ మల్గం రమేష్



**మిర్యాలగూడ ఏప్రిల్ 16 (నినాదం ) :**
చిరుధాన్యాల్లో అదనపు పోషకాలు ఉన్నాయని చిన్నారులకు ఎదుగుదలకు ఉపయోగంగా ఉంటాయని కౌన్సిలర్ మల్గం రమేష్ అన్నారు గురువారంసీతారాంపురం సెక్టార్ లో. గలా అంగన్వాడి కేంద్రం బంగారిగడ్డ 2-1 నందు, సిడిపిఓ రేకల మమతా పోషకాహారం గురించి. చిరుధాన్యాలు.. మిల్లెట్స్. గురించి అదనపు పోషకాహారం తీసుకోవాలని. తల్లులకు వివరించారు. 3-6. సంవత్సరం లోపు. పిల్లలను అంగన్వాడి కేంద్రం పంపించాలని ప్రైవేట్ స్కూల్ కు పంపవద్దని తల్లులకు వివరించారు. అంగన్వాడి కేంద్రంలో 3-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రీస్కూల్ విద్యను ప్రైవేట్ విద్యా స్వస్థలకు దీటుగా అందిస్తున్నాము పిల్లల యొక్క మానసిక శారీరక ఎదుగుదలకు ఉపయోగపడే విధంగా ఆటపాట కథ సృజనాత్మకత ఈ విధమైనటువంటి కార్నర్స్ ఉపయోగిస్తూ పిల్లలకు బోధించడం జరుగుతుంది ఇతరులతో కలిసివేసి ఉండడం చిన్న వయసులో సరైన పోషకాహారం మరియు విద్య లభించకపోతే అది వారి జీవితాంతం ప్రభావం చూపుతుంది అంగన్వాడి కేంద్రాలు మరియు ప్రీస్కూల్ ద్వారా పిల్లలకు ఆహారం టీకాలు ప్రాథమిక విద్య అందుతాయి. కార్యక్రమంలో సూపర్వైజర్.. సిహెచ్. పద్మ. అంగన్వా టీచర్స్.. రమాదేవి .మీనాక్షి. విజయ. మేరాజ్ సుల్తానా. షాహిన్. మల్లీశ్వరి. ఆయా.. నాగలక్ష్మి. ఏఎన్ఎం.. శోభారాణి.. ఆశ వర్కర్స్. అమృత లక్ష్మి.. ప్రీస్కూల్ పిల్లలు.. తల్లిదండ్రులు. కిషోర్ బాలికలు. తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు రాక మహిళ ఆత్మహత్యాయత్నం!

-అధికారులను పలుమార్లు ఆశ్రయించినా
ఫలితం లేకపోయిందన్న వేదన
-సమీక్ష సమావేశం ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారిన ఘటన
-పురుగుల మందు సేవించిన మహిళను వెంటనే
ఆసుపత్రికి తరలింపు



**కోదాడ,ఏప్రిల్ 16(నినాదం):**
ఇందిరమ్మ ఇల్లు మంజూరు కై జిల్లా కలెక్టర్, జిల్లాఎస్పీ ల ఎదుట మండల సమీక్ష సమావేశంలోమహిళ ఆత్మహత్యా యత్నం చేసుకున్న సంఘటన గురువారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది, వివరాల్లోకి వెళితే, స్థానిక రైతు వేదిక నందు నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి, ప్రణాళిక మండల స్థాయి సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గూర్చి వివరించిన తిరిగి మరొక కార్యక్రమానికి హాజరుకావడానికి వెళుతున్న క్రమంలో తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని మండల పరిధిలోని తాడువాయి గ్రామానికి చెందిన కోట సునీత అనే మహిళ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, తన పేరుతో 2008వ సంవత్సరంలో మంజూరైన ఇందిరమ్మ ఇంటిని నా ప్రమేయం లేకుండా నా పేరు గల మరో మహిళకు ఇల్లు మంజూరు అయినట్లు28 వేల రూపాయల బిల్లులు డ్రా చేయడం జరిగిందని, జరిగిన అన్యాయాన్ని పలుమార్లు జిల్లా స్థాయి మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకుండా పోయిందని, తనకు నేటికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయకపోవడంతో తీవ్రమనస్థాపానికి గురై, అట్టి విషయాన్ని మరో మారు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళుతూ అసహనానికి లోనై అప్పటికే తన చేతిసంచిలో తెచ్చుకున్న పురుగుల మందు డబ్బాలోని మందును సేవించడంతో క్షణాలలో సమావేశ మందిరంలో గందరగోళం చోటుచేసుకుని ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది,కాగా పురుగుల మందు సేవిస్తున్న మహిళల నుండి మందు డబ్బాను నివారించే క్రమంలో ఆమె పక్కనే ఉన్న కలకోవా గ్రామానికి చెందిన విబికే పనస లక్ష్మయ్య తో పాటు కలెక్టర్ అంగరక్షకుడు కళ్ళల్లో పురుగుల మందు పడటంతో వారు భయాందోళనకు గురయ్యారు, వెంటనే సమావేశ స్థలంలో ఉన్న సిఐ రామకృష్ణారెడ్డి స్పందించి బాధిత మహిళ సునీతను హుటాహుటిన తన పోలీస్ వాహనంలో ప్రథమ చికిత్స నిమిత్తమై స్థానిక ప్రాథమిక వైద్యశాలకు తరలించి వైద్య సహాయం అందించడంతో ఆమె ప్రాణాపాయం నుండి బయటపడినట్లు అయింది.

## వాహనదారులారా గమనిక.. ట్రాఫిక్ మళ్లింపు



**కోదాడ,ఏప్రిల్ 16(నినాదం):**
హుజూర్నగర్ సర్వీస్ రోడ్డులో మరమ్మతుల నేపథ్యంలో వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు పలు సూచనలు జారీ చేశారు. విజయవాడ వైపు నుంచి హుజూర్నగర్ వెళ్లే వాహనాలు కట్టకొమ్ముగూడెం క్రాస్ రోడ్డు వద్ద యూటర్న్ తీసుకుని, హుజూర్నగర్ ఫ్లైఓవర్ మీదుగా వెళ్లాలని ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి తెలిపారు. పనులు పూర్తయ్యే వరకు వాహనదారులు ఈ మార్పును గమనించి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సహకరించాలని ఆయన కోరారు.

# ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమీక్ష



అనంతగిరి, ఏప్రిల్ 16 (నినాదం): ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా అనంతగిరి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీవో హరిసింగ్ అధ్యక్షతన గురువారం మండల స్థాయి సమావేశం జరిగింది. మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అనంతరం శాఖల వారీగా అధికారులు తమ నివేదికలను సమర్పించి అమలవుతున్న పథకాల పురోగతిని వివరించారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మీ, గృహ జ్యోతి, సన్న వడ్ల బోనస్, చేయూత పింఛను, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, మహిళల బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డులు, ఆరోగ్యం, విద్య తదితర అంశాలపై వివరాలు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, అందించిన సంక్షేమ ఫలితాలను వివరించారు. ఇంకా పథకాలు అందని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. రాబోయే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తామని, ఆర్థిక వికలాంగులకు వాహనాలు అందజేస్తామని తెలిపారు.

**సమస్యలు లేవనెత్తిన నాయకులు...**
సమావేశంలో సర్పంచులు, నాయకులు గ్రామాల వారీగా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.మాజీ సర్పంచ్ బద్ధ కృష్ణారెడ్డి మాట్లాడుతూ... రైతు భరోసా పథకం అన్ని రైతులకు పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. అలాగే కళ్యాణ లక్ష్మీ పథకంతో పాటు తులం బంగారం కూడా త్వరగా అందించాలని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించే చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో బెల్ట్ షాపులను నిర్మూలించాలని విజ్ఞప్తి చేశారు..బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అన్ని గ్రామాలకు సమానంగా నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**అన్ని రంగాలలో మండలం అభివృద్ధి..**
కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్నికల హామీల మేరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, పార్టీలకతీతంగా అర్హులందరికీ న్యాయం చేస్తుందని స్పష్టం చేశారు.ఈ సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సహకారంతో మండలాన్ని అభివృద్ధిలోకి తీసుకు వెళ్తున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాలలో సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఇది తమ ప్రభుత్వ చిత్తశుద్ధి అన్నారు. అవినీతి రహిత వలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హిమబిందు, ఎంఈవో సుష్మా, ఎస్సై నవీన్ కుమార్, తల్లాడ శ్రీనివాసరావు, వైద్యాధికారి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో పనిచేసిన కూలీలకు, సిబ్బందికి వేతనాలు చెల్లించాలి



**అమరచింత, ఏప్రిల్ 16, (నినాదం):**
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా మహాసభ ఘనపూర్ మండలంలో సంఘం బాలయ్య ప్రాంగణంలో గురువారం ఘనంగా నిర్వహించు కోవడం జరిగింది.ఈ మహాసభకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సం ఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్రా ములు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు పుట్ట ఆంజనే యులు ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు. ఈ సంద ర్భంగా గత మూడు సంవత్సరాల్లో జరిగిన కార్యకలాపాలను సమీక్షిం చుకొని భవిష్యత్తులో ఉపాధి కూలీల సమస్యల మీద, వ్యవసా య కూలీల సమస్యలపై ఆందో ళన, పోరాటాలు చేయాలని, కూలి రేట్లు పెంచాలని, భూమి లేని పేదలకు భూ పంపిణీ చేయాలని, పేదల మహిళలకు ఇస్తామన్న 2500 ఇవ్వాలని, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇవ్వాలని తదితర తీర్మానాలు చేశారు.రాష్ట్ర కార్యదర్శి సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు వెంకట్ రాములు పుట్ట ఆంజనేయులు సమక్షంలో వనపర్తి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎస్ అజయ్, ప్రధాన కార్యదర్శిగా మేకల ఆంజనే యులు, జిల్లా ఉపాధ్యక్షులుగా ఎం వేణుగోపాల్, మహబూబ్ పాషా, దేవన్న, వి కృష్ణయ్య సహాయ కార్య దర్శులుగా ఎం వెంకటయ్య, సత్య నారాయణ మరియు కోశాధి కారిగా ముత్యాలు మొత్తం 9 మంది ఆఫీస్ బేరర్లను ఎన్నుకో వడం జరిగింది. వీరితోపాటు ఇంకా 14 మందిని జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. మొత్తం జిల్లా కమిటీ సభ్యులు 23 మందితో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది.జిల్లా కమిటీ సభ్యులుగా సక్రు నాయక్, పరశురాం, శ్రీమతిలక్ష్మి, ప్రసాద్, యు రాజు, ఆర్ నిరంజన్, జయరాం, షాజహాన్, బోరెల్లి భాను ప్రసాద్, భగవంతు, కృపా దానం, శంకర్, జి వెంకటస్వామి, కృష్ణయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# మంత్రి సహకారంతో తాగునీటి సమస్యకు పరిష్కారం



**అమరచింత, ఏప్రిల్ 16, (నినాదం):**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం దేవరపల్లి గ్రామంలో గత 30 సంవత్సరాలుగా తాగునీటి ఎద్దడికి గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ సతీష్ పరిష్కారం చూపారు. గ్రామంలో రైల్వే ట్రాక్ ఉన్నందువల్ల గ్రామం రెండు భాగాలుగా విడిపోయింది. రైల్వే ట్రాక్ ఉన్నందున ఈ రెండు భాగాలకు తాగునీటి సరఫరా చేయ డంలో అనేక ఇబ్బందులు ఎదుర య్యాయి.ఈ నేపథ్యంలో గ్రామంలోని రైల్వే ట్రాక్ కింది ప్రాంత ప్రజలు త్రాగునీటి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అక్కడ రైల్వే బ్రిడ్జి నిర్మాణం అవుతున్నందువలన రైల్వే అధికారులు బ్రిడ్జికి సహకరించాలని గ్రామ సర్పంచిని కోరారు. ఈ ప్రతిపాదనను సర్పంచ్ వెంకటేశ్వ రమ్మ సతీష్, డిసిసి జిల్లా కార్యదర్శి తులసి రాజ్ యాదవ్ మంత్రి శ్రీహరి దృష్టికి తీసుకెళ్లారు. కిందిగేరీ ప్రజల సమస్యను మంత్రి సౌత్ సెంట్రల్ రైల్వే డిఇఎన్ అధికారి రైల్వే ట్రాక్ పక్కనుండి తాగునీటి సౌకర్యం కోసం పైపులైనుకు అనుమతినివ్వాలని కోరారు. దీంతో రైల్వే అధికారులు ఈ ప్రతిపాదనకు ఒప్పుకున్నారు. 30 సంవత్సరాలుగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సమస్యకు తగిన ఏర్పాట్లు చేయాలని కృషి చేస్తూ స్థానిక రైల్వే శాఖ అధికారి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషిచేసిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు మామిడి చెట్ల సింధుజ రాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్కేజేవై నేచర్ గ్రీన్ ఎఫ్పిఓ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఎఫ్పిఓ మేనేజింగ్ డైరెక్టర్ శైలజ పుట్టల**




**మిర్యాలగూడ ఏప్రిల్ 16( నినాదం ):**
సేంద్రీ య వ్యవసాయమేలక్ష్యం గా రైతులకు ఎస్ కే జే వై నేచర్ గ్రీన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ అండగా నిలుస్తుందని ఆ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శైలజ పుట్టల తెలిపారు. గురువారం నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఎస్ కే జె వై నేచర్ గ్రీన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వేములపల్లి మండల వ్యవసాయ విస్తరణాధికారి ధీరావత్ నితిన్ నాయక్, గ్రామ పరిపాలన అధికారి నర్సయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకుండా రైతులకు అందుబాటులో ఉండి రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి గిట్టుబాటు ధరను అందించాలని లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్ కే జే వై నేచర్ గ్రీన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆమనగల్లు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ రైతులతో పాటు పరిసర గ్రామాల కు చెందిన రైతులుఎస్ కే జె వై నేచర్ గ్రీన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటించి ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బందికి సహకరించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మాజీ ఎంపీటీసీ వల్లంపట్ల అబ్రహం, రామ పుర ప్రముఖులు రైతులు మేక మాణిక్యం, పెరుమాళ్ళ జోజి, వలంపట్ల కోటయ్య, భయ్యా సైదులు, మెరుగు సుందరయ్య, దామెర్ల అంజయ్య, ముండ్ల కళ్యాణ్ యాదవ్, నార్ల అంతయ్య, గొట్టిపర్తి జాను, మాతంగి గురువయ్య, మెరుగు భరత్, వల్లపుదాసు శ్రవణ్, పానుగండ్ల హరి, తోపాటు రైతులు హమాలీలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలులో

# ఎటువంటి ఇబ్బందులు కలగకూడదు



**మునుగోడు,ఏప్రిల్ 16 (నినాదం):** మునుగోడు మండలం మునుగోడు రైతు వేదిక లో తాసిల్దారు నరేష్ ఆధ్వర్యంలో, ఏఈఓ లకు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సెంటర్ ఇన్చార్జి లకు మరియు లారీ డ్రైవర్ల అసోసియేషన్ లకు సంయుక్తంగా సమావేశం నిర్వహించారు మండల తాసిల్దార్ నేలపట్ల నరేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ యాసంగిలో వరి ధాన్యం కొనుగోలు లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. రైతులను ఇబ్బంది పెట్టకూడదని సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి పద్మజ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. రైతులు తమ పంటల్ని అమ్ముకునేందుకు మార్కెట్ యార్డుకు మరియు ఇతర కొనుగోలు కేంద్రములకు తీసుకువెళ్ళే ముందుగానే నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని ఆమె తెలిపారు. ప్రమాణాలకు లోబడి ఉంటే వ్యాపారులు గానీ, కొనుగోలు చేసే సంస్థలు గానీ అట్టి సరుకుల్ని నిరాకరించడానికి అవకాశం ఉండదు. సరుకుల్ని నాణ్యత ప్రమాణాలకు లోబడి తయారు చేసుకోవడానికి రైతులు దిగువ సూచనలు పాటించాలని కోరారు. 1) పంట కోశాక సరిగా ఆరబెట్టకపోతే గింజలకు తెగుళ్ళ సోకి, రంగు మారి పంట నాణ్యత తగ్గే ప్రమాదం ఉంది. కాబట్టి సరిగా ఆరబెట్టి ఆపైన నూర్చుకోవాలి. 2) రైతులు వరి కోసే ముందు హార్వెస్టర్ యొక్క స్పీడు ఎక్కువ పెట్టుకోవడం వల్ల తాలు గింజలు కొంతమేర అప్పుడే తగ్గించుకోవడానికి అవకాశం ఉంటుంది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో బ్లోయర్ల ద్వారా తాలు పట్టుకోవడం వల్ల మిల్లు దగ్గరికి వెళ్ళాక రైతులకు ఇబ్బంది కలగకుండా ఉంటుంది. 3) నేల మీద టార్పాలిన్ కానీ, ప్లాస్టిక్ సంచులు గానీ వేసి పంట నూర్చుకోవాలి. నూర్పిళ్ళలో రాళ్ళు మట్టిపెడ్డలు, చెత్తా చెదారం వంటి వ్యర్థ పదార్థాలు చేరకుండా జాగ్రత్త వహించాలి. 4) పచ్చి ధాన్యాన్ని తీసుకొని వచ్చి ఇబ్బంది పడొద్దు. బాగా ఆరిన సరుకుల్ని మాత్రమే అమ్మకానికి తెచ్చుకోవాలి. 5) ధాన్యాన్ని అమ్మకానికి తెచ్చేముందు తాలుగింజలు, కల్తి గింజలు, పొల్లు, పొట్టు ఇతర వ్యర్థ పదార్థాలు లేకుండా శుభ్రపరిస్తే సరుకులో నాణ్యత పెరిగి, ఆశించినంత ధర రావడానికి అవకాశం ఉంటుంది. 6) కొనుగోలులలో ఉన్న ఇబ్బందులు మరియు మార్కెట్ 'రేటు' ను దృష్టిలో ఉంచుకొని అందరు రైతులు ఒకేసారి తమ ధాన్యాన్ని మార్కెట్కు తీసుకురాకుండా దశల వారీగా తెచ్చినచో మంచి ధర లభించి లాభమును పొందవచ్చును. మునుగోడు మండల ఏపీఎం మరియు పి ఎస్ సి ఎస్ సిఈఓ, ఎఫ్ పి ఓ సి ఈ ఓ, అన్ని సెంటర్ల ఇన్చార్జులు, మరియు లారీ అసోసియేషన్, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేములకొండకు ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని ఆర్ఎం కు వినతి



**వలిగొండ, ఏప్రిల్ 16 (నినాదం):**
మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి వయా అమ్మనబోలు మీదుగా, అదేవిధంగా వేములకొండ నుండి చౌటుప్పల్ మీదుగా హైదరాబాద్ వెళ్ళుటకు ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని వేములకొండ గ్రామానికి చెందిన పలువురు నల్లగొండ రీజనల్ మేనేజర్ జాన్ రెడ్డికి గురువారం వినతి పత్రం అందజేశారు. అనంతరం రీజనల్ మేనేజర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె రసూల్ నాయకులు పులిపలుపుల రాములు గౌడ్, సలబద్రి అభినయ్ కుమార్, పులిపలుపుల శివ గౌడ్, ఎర్రబెల్లి నరసయ్య, గజ్జల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల సమావేశం



**హుజూర్ నగర్ ఏప్రిల్ 16 (నినాదం):**
మఠంపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం మండల స్థాయి కార్యక్రమం తాసిల్దార్ మంగ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి శాఖ అధికారి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిగణలోనికి తీసుకోవాలి అని అధికారులకు సూచించారు. ఇట్టి మండల స్థాయి కార్యక్రమానికి విచ్చేసిన పలువురు సర్పంచులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకంలో మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు సౌకర్యం, 500 కు గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నారు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పథకం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. మఠంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్చార్జి డాక్టర్ కళ్యాణి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ఉచిత పరీక్షలతో పాటు వారికి సరియైన వైద్యం అందించడం జరుగుతుందని ప్రసవాలు కూడా మునుపెన్నడూ జరగని విధంగా ఇక్కడ జరుగుతున్నాయని గ్రామంలోని సర్పంచులు అధికారులు వారి వారి గ్రామపంచాయతీలలో గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని ప్రైవేటు హాస్పిటల్స్ కి వెళ్లి డబ్బులు వేస్ట్ చేసుకోవద్దని ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మఠంపల్లి ఎస్సై పి .బాబు మాట్లాడుతూ రహదారి భద్రతా విషయంలో అలైవ్ బీ అరైవ్ కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాలలోఉన్న ప్రజానీకానికి సైతం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని, వారి కుటుంబ సభ్యులు వారి కోసం ఇంట్లో ఎదురుచూస్తుంటారు అని గుర్తుంచుకోవాలి. రేపటి దేశ భవిష్యత్తు నేటి విద్యార్థులే పునాదులు. ప్రస్తుత సమాజంలో చాలా మంది నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడి మృత్యువాత పడుతున్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు. పిల్లలు పాఠశాలకు వెళ్లేటప్పుడు స్కూల్ బస్సు ఎక్కడం దిగడం చేస్తుంటారు, బస్సులో జాగ్రత్తగా ఉండాలి. పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా ఉంటారు అలాగే తల్లిదండ్రుల పట్ల పిల్లలు కూడా జాగ్రత్తగా ఉండాలి అంటే తల్లిదండ్రులు వాహనాలపై బయటకు వెళ్ళేటప్పుడు ద్విచక్రవాహనాలు హెల్మెట్ ధరించాలి అని అన్నారు. తాసిల్దార్ మంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డ్యూటీ కి వచ్చేటప్పుడు విధిగా హెల్మెట్ పెట్టుకుని విధులకు హాజరు కావాలని నేటినుండి ఇది అమలులో ఉంటుందని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో అన్ని శాఖ అధికారులు, సర్పంచులు , ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అందరి బాధ్యత




**సూర్యాపేట ప్రతినిధి ఏప్రిల్ 16 (నినాదం)**
రోడ్డు భద్రత అందరి బాధ్యతని పట్టణ సీఐ వెంకటయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని ఏ ఎం వి ఐ విక్రమ్ ,పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాంతో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యాలకు చేరవేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని సూచించారు. శాంతి భద్రతల విషయంలో పట్టణ ప్రజలు పోలీసులకు సహకరించాలని అన్నారు.

